# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 7 డిసెంబర్ 2023 | 16 పేజీలు


## డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



16లో...

## అవినీతి వలయంలో సింగరేణి

- డిప్యూటేషన్ల పైరవీలు - మెడికల్ దందాలు
- కమిట్మెంట్లు కాదు... కరప్షనే ముఖ్యం
- పెరిగిన రాజకీయ జోక్యం కారణమా? - నియంత్రణ సాధ్యమేనా ?

2లో..

గోదావరిఖని, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ సంస్థలో అవినీతి రాజ్యమేలుతుందన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. అన్ని అవినీతి దందాలకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయన్న వాదనలు మెండుగా వినిపిస్తున్నాయి. సింగరేణి వ్యాప్తంగా గత కొంత కాలం నుంచి మెడికల్ దందాలు, డిప్యూటేషన్లు, క్వార్టర్ల కేటాయింపులు, ట్రాన్స్‌ఫర్లు ఇలా ప్రతి చోట ఈ అక్రమాలు బహిరంగంగానే ఒక్కొక్క పనికి ఒక్కొక్క రేటు ప్రకారం జరుగుతున్నాయి.



### ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి మంత్రివర్గ రేసులో

## శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్





2లో...

మంథని-ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన మంత్రివర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మంథని శాసనసభ్యుడు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పేరు ప్రధానంగా వినిపిస్తుంది. మేనిఫెస్టో కమిటి చైర్మన్ గా ఉన్న శ్రీధర్‌బాబు రాష్ట్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల్లో ఒకరు. మంత్రివర్గ నిర్మాణంలో శ్రీధర్‌బాబు ప్రధాన భూమిక పోషించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఒక దశలో శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్లు ప్రచారం కూడా సాగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి శ్రీధర్‌బాబు పేరు మంత్రివర్గంలో దాదాపు ఖరార్ కావడంతో పాటు, మూడు జిల్లాలకు చెందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ పేరు కూడా మంత్రివర్గంలో ఉంటుందని ప్రచారం సాగుతుంది.

## అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

- పెద్ద మెజారిటీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- ఫలితాలపై ఎవరు నిరాశ పడొద్దు - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్



16లో...

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

### డిఎంఅండ్‌హెచ్‌ఓ ప్రమోద్ కుమార్

2లో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్‌కుమార్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 పరిధి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు.



# అవినీతి వలయంలో సింగరేణి

మొదటి పేజీ తురువాయి..

ఈ దందాలు ఒక కార్మిక సంఘం ఉన్నత స్థాయి నాయకులతో ఫిట్ లెవల్ నాయకులు లేదా ఆయా నాయకులతో ఉన్న సత్సంబంధాలు కూడా ప్రామాణికంగా ఉపయోగిస్తారు. సింగరేణి సంస్థలోని గోలేటి డివిజన్ నుంచి సత్తుపల్లి వరకు ఈ అక్రమ దందాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతున్నాయనేది బహిరంగ రహస్యం. ఈ దందాలు అన్ని కూడా సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకుల మధ్య లోపాయికారి ఒప్పందాల ప్రకారమే జరుగుతున్నాయని మామూలు స్థాయి కార్మికులు సైతం బాహాటంగా చెప్పుకుంటున్నారు. కొంత మంది బదిలీ వర్కర్లు శిక్షణ కాలం ముగిసిన నాటి నుంచి ఇక బొగ్గు బాయిలోకి దిగాల్సిన అవసరం లేకుండా వారి పనులు జరుగుతాయి. ఇక వీటితోపాటు కొంత మంది సూపర్ వైజర్ స్థాయి మైనింగ్ అధికారులు సైతం బదిలీ వర్కర్ల నుంచి అవినీతికి పాల్పడుతున్నట్లు కూడా వధంతులు వ్యాపించాయి. ఇక మెడికల్ అన్‌ఫిట్ కేసులు అయితే పూర్తిగా పైరవీలతోనే నడుస్తున్నాయని బహిరంగంగా కార్మికులు అంటున్నారు. మెడికల్ ఇన్‌వాలిడేషన్ పేరుతో మొదలైన దందాలు పూర్తి స్థాయిలో పైరవీలతో నడుస్తున్నాయి. ఇక ఈ మెడికల్ దందాలు అయితే పెద్ద స్థాయి అధికారులు పెద్ద పెద్ద నాయకులు కూడా వారి వారి వాటాలు ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే సింగరేణిలో తాజాగా డిప్యూటేషన్ల పేరుతో దందాలు నడుస్తున్నాయి. సింగరేణి వ్యాప్తంగా కొన్ని వేల సంఖ్యలో కార్మికులు డిప్యూటేషన్లు కొనసాగుతున్నాయని ఇటీవల ఒక జాతీయ స్థాయి కార్మిక నాయకుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆరోపించారు. ఇక ట్రాన్స్‌ఫర్లు కూడా పలుకుబడులు ఉన్న వారికి డబ్బులు పెట్టి పైరవీలు చేసిన వారికి మాత్రమే పనులు అవుతున్నాయి. ఇప్పుడు ప్రతి పనికి ప్రతి ఒక్కొక్క



రేటు ప్రకారం ఈ దందాలు నడుస్తున్నాయి. వీటన్నింటికి తోడు రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగింది. సింగరేణి సంస్థలో ఇప్పటి వరకు ఏనాడు అధికారులపై రాజకీయ ప్రాబల్యం కొనసాగలేదని సీనియర్ కార్మికులు అంటున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఆయా డివిజన్ల పరిధిలోని ఎమ్మెల్యేలు, మంత్రులు, వీరితోపాటు అధికార పార్టీ నాయకులు కూడా దాదాపు అన్ని విషయాలలో జోక్యం చేసుకోవడం తన సూచనల మేరకు పనులు నిర్వహించాలని ఒత్తిడిలు తేవడం మెనేజర్లపై కూడా అజమాయిషీ చేస్తూ వారి వారి అనుచరులకు సులభమైన పనులు పెట్టాలని ఒత్తిడి తేవడం జరిగినట్లు తెలుస్తోంది. వీటితోపాటు జనరల్ మెనేజర్లు, ఆపై స్థాయి ఉన్నత అధికారుల నియమకాలపై రాష్ట్ర మంత్రుల ఆదేశాలు ఇలాంటి అనేక రకాల ఒత్తిడిలు జరిగినట్లు సింగరేణిలో అధికారులు, కార్మిక వర్గం, కార్మిక సంఘాల ప్రతినిధులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న రాజకీయ జోక్యంపై కొత్తగా వస్తున్న రాజకీయ పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని కార్మికులు ఎదురు చూస్తున్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మంత్రివర్గ రేసులో
# శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్

మొదటి పేజీ తురువాయి..





ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 8 మంది కాంగ్రేస్ ఎమ్మెల్యేలుండగా అదిష్టాన వర్గం పొన్నం ప్రభాకర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడంతో పాటు పార్లమెంటు సభ్యులుగా తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో పొన్నం ప్రభాకర్ పాత్ర చాలా కీలకంగా ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరికి మంత్రి పదవి లభిస్తే దానిలో పొన్నం ప్రభాకర్ పేరు కూడా ఉంటుంది. శ్రీధర్‌బాబు అభిమానులతో పాటు రేసులో ఉన్న ప్రభాకర్ అభిమానులకు కూడా తమ నాయకులకు మంత్రి పదవి లభిస్తుందని ఆశాభావం లో ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం మండల పరిధిలోని వెల్ది, లింగాపూర్, లక్ష్మీపూర్, వేగురుపల్లి, ఊటూర్, పచ్చునూర్, అన్నారం, దేవంపల్లి, చెంజర్ల, కొండపల్కల గ్రామాలలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలుగ్రామాల్లోని వాడవాడల్లో దళిత సంఘం నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రాహానికి పూలమాలలువేసి వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ అందరి వాడని ఆయనను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రుద్రవరం లక్ష్మీసాయికుమార్, బొట్ల కిషన్, ఎలగందుల సుదర్శన్, ఎంపీటీసీ రుద్రవరం పద్మాప్రభాకర్, ఉపస్పంచ్ రవీందర్, బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, రాపాక రాజేశ్వర్, సొసైటీ



ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, సుభాష్, ఎడ్ల రవీందర్, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ
# చట్ట వ్యతిరేకం

మొదటి పేజీ తురువాయి..



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 926 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల జైలు శిక్ష, పది వేల జరిమానా విధించబడుతుందని తెలిపారు. అలాగేకఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో పల్గొన్న ఐఆర్‌సిఎస్‌జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ల నిర్వహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటీలో రెండు స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్‌లను రెన్యూవల్‌కు సిఫారస్ చేశారు. సమావేశంలో జిల్లా న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాకేష్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.రాజమౌళి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటీ డెమో ఎస్.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

**జనగామ టౌన్, డిసెంబరు 6 ప్రభాతవార్త:**

జనగామ జిల్లా కోర్టు ఆవరణలో ఈనెల 30వ తేదీన ఉదయం 10గంటలకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో డీసీపీ పి.సీతారాంతోపాటు పోలీసు అధికారులతో కలిసి జడ్జి డి.రవీంద్రశర్మ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి రవీంద్రశర్మ మాట్లాడుతూ లోక్ అదాలత్‌కు కక్షిదారులు అధికసంఖ్యలో హాజరై తమ కేసులు పరిష్కరించుకునేలా పోలీసు యంత్రాంగం అవగాహన, ప్రచారం కల్పించాలన్నారు. రాజీయే రాజమార్గమన్నారు. పోలీసుస్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, న్యూసెన్స్, చీటింగ్, పిటీ, యాక్సిడెంట్ కేసుల పరిష్కారంకోసం చర్యలు తీసుకోవాలన్నారు. పెద్దమొత్తంలో కేసు పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి సి.విక్రమ్, ప్రధాన జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత, జనగామ రెండోతరగతి మెజిస్ట్రేట్ డి.వెంకట్రాంనర్సయ్య, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీలు, పీపీలు, ఏపీలు, సీఐలు, ఎస్ఐలు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.




## ప్రపంచ తెలుగు సాహిత్య కళోత్సవాల ప్రోగ్రాం ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్‌గా శ్యామ్

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత, శ్రీశ్రీ కళావేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు సునార్కని శ్యామ్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సంస్థ ఆహ్వానం పలికింది. అంతేకాకుండా ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల కార్యక్రమానికి సునార్కని శ్యామ్‌ని ప్రోగ్రాం ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్‌గా శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సమన్వయ కర్త, జాతీయ కన్వీనర్, ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల ప్రోగ్రాం కన్వీనర్ కొల్లి రమావతి నియమించారు. ఈ సందర్భంగా సునార్కని శ్యామ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ(ఐఎస్ఓ) గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కతిమండ్ల ప్రతాప్ సారథ్యంలో ఈనెల 16, 17వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం నందు బుద్దాల కన్వెన్షన్ హాలులో 30 గంటల పాటు నాన్ స్టాప్‌గా నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల కార్యక్రమానికి నన్ను ప్రోగ్రాం ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్‌గా నియమించినందుకు చాలా సంతోషిస్తున్నానని తెలిపారు. నన్ను నియమించిన శ్రీశ్రీ కళావేదిక చైర్మన్‌కి, జాతీయ కమిటీకి, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు. చరిత్రలో ఈ కార్యక్రమం పలు వరల్డ్ రికార్డ్‌ను కైవసం చేసుకోనుందని, ఈ బృహత్తర సాహిత్య, కళా ఉత్సవంలో ములుగు జిల్లాలో ఉన్న ఆశక్తికర కవులు, రచయితలు భాగస్వాములై తాడేపల్లిగూడెంలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సాహిత్య కళాఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.

## తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

**ప్రభాతవార్త–సుబేదారి:**

తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. బుధవారం మండల నోడల్ అధికారులను, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచన చేయడం జరిగింది. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించినటువంటి లక్ష్య కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి ఎస్సెస్సీ ఫలితాలో జిల్లాను ముందంజలో ఉంచుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఆర్‌జెడి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠ సామార్యాన్ని పెంపొందించాలని దీనికి లైబ్రరీ పీరియడ్ సమర్ధవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ వరంగల్ సిపిడి సెల్‌కు చెందినటువంటి ఎస్ఆర్‌జిలు మదుసూదన్‌రెడ్డి, కే.సంపత్‌కుమార్. వి.శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల కేంద్రంతో పాటు తాడికల్, కొత్తగట్టు, గద్దపాక వివిధ గ్రామాలలో బిఆర్ అంబేద్కర్ 65వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో మాజీ జడ్పిటిసి బద్రి శ్రీనివాస్ గౌడ్, తాడికల్ గ్రామంలో సర్పంచ్ కీసర సుజాత సంపత్ గ్రామాలలో అంబేద్కర్ గ్రామశాఖ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారని అన్నారు. పేద ప్రజల ఆశజ్యోతి అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర సుజాత సంపత్, ఎంపిటిసి బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, మాజీ సర్పంచ్ దొంగల రాములు, ఉప సర్పంచ్ కుమార్, కారోబార్ రాణవేణి ఓదెలు, అంబేద్కర్ గ్రామశాఖ అధ్యక్షులు కనకం నరేష్, ఉపాధ్యక్షులు ఆరెపల్లి స్వామి, రామగరి చంద్రకాంత్, సారపాక స్వామి, ప్రధాన కార్యదర్శి ఆడిపు వంశీకృష్ణ, సభ్యులు బోయిని కళ్యాణ్, దాసర రమేష్, ఆడెపు రాజ్ కుమార్, గాలిపల్లి రాజ్ కుమార్, ఆయా పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి రాజు, నాయకులు మూల రాంచంద్రారెడ్డి, మల్యాల రాజువీర్, గౌరిశంకర్, ఎడబోయిన ప్రభాకర్, నాందెడ్ అనిల్, యదుల్లా, జంగం రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిధంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అంబేద్కర్ తన జీవితమంతా నిరుపేదల అభ్యున్నతికి కోసం అదిపత్య వాదానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన కన్న రాజ్యాధికార కలను నిజం చేయవలసిన అవసరం మన అందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, నాయకులు తీర్థాల వీరయ్య, కుమార్, సతీష్, దళిత సంఘాల నాయకులు కొండ్ర లక్ష్మణ్, రాచర్ల ఓదెలు, సునీల్, ప్రభాకర్, రాజేశం, కుమార్ స్వామి, కుమార్, ఓదెలు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగులకు శుభాకాంక్షలు తెలిపిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

కరీంనగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన గంగుల కమలాకర్‌ను కరీంనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి బుధవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గంగుల కమలాకర్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధికి ప్రజలు నాలుగోసారి ఎమ్మెల్యేగా పట్టం కట్టారని తెలిపారు. గంగుల కమలాకర్ గెలుపుకోసం కృషిచేసిన కార్యకర్తలకు జివిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. జివిఆర్ వెంట మానకొండూర్ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## ప్రపంచంలోనే గొప్పమేధావి అంబేద్కర్

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్**

మానకొండూర్, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్పమేధావి అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అన్నారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. మానకొండూర్ మండల కేంద్రంలో చెరువుకట్టవద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు బాబు, నాయకులు పిట్టల మధు, ఆంజనేయులు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎఎంసి చైర్మన్ రాజీనామా

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి పదవికి రాజీనామా చేశారు.ప్రభుత్వం మారినందునే తన పదవికి రాజీనామా చేసినట్లు వెల్లడించిన చైర్‌పర్సన్ రాధ.రాజీనామా పత్రాన్ని ఎఎంసి సెక్రెటరీ శేఖర్‌కు అందించిన చైర్‌పర్సన్ దంపతులు.గత ప్రభుత్వం మమ్మల్ని నియమించినందుకు ఇన్నాళ్లు మాకు సహకరించిన శాసనసభ్యులు సంజయ్‌కుమార్‌కు,ఎమ్మెల్సీ కవితకు పాలకవర్గ సభ్యులకు,అధికారులకు నక్కల రాధరవీంధర్‌రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.



## మండల టీఆర్‌టీఎఫ్ అధ్యక్షులుగా నాగరాజు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ కౌన్సిల్ సమావేశం జిల్లా కౌన్సిలర్ గంద్యాడపు శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం సమావేశయి మండల టీఆర్‌టీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల టీఆర్‌టీఎఫ్ అధ్యక్షులుగా ముత్తయ్య గారి నాగరాజు, ప్రధాన కార్యదర్శులుగా చిట్టంపల్లి బాలకిషన్, ఉపాధ్యక్షులుగా శ్వేతాకుమారి, భాస్కరాచారి, జిల్లా కౌన్సిలర్‌లుగా గంద్యాడపు శ్రీనివాస్, బానోత్ వర్జున్, సంయుక్త కార్యదర్శులుగా కాల్వ మహేష్, గుడికాడి కొమురయ్య, శనిగరం రామచంద్రంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు బోయన్నగారి నారాయణ, పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్‌లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికయిన అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల తనవంతు కృషి చేస్తానన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనతో ముందుకు సాగాలి

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నవభారత నిర్మాణానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి విద్యార్థిని విద్యార్థులు అంబేద్కర్ ఆశయ సాధనతో ముందుకు సాగాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కోరారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో 67వ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ మహా మేధావని అతను రచించిన రాజ్యాంగంలోని ప్రణాళిక బద్దమైన అంశాలను అనుసరించిన్లయితే సుపరిపాలన, నవభారత నిర్మాణం అందించవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసులతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆది శ్రీనివాస్‌కు అండగా నిలిచిన మండల ప్రజలకు రుణపడి ఉంటాం

- గెలుపు సంబురాలు జరుపుకున్న మండల కాంగ్రెస్ శ్రేణులు
- మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. అదేవిధంగా ఆది శ్రీనివాస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించడంలో చందుర్తి మండల ప్రజలు అధిక మెజారిటీ ఇచ్చినందు మండల ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు, ధన్య వాదాలు తెలి పారు. గత 20 ఏళ్లుగా మన వెంట ఉండి మన కష్ట సుఖాల్లో పాల్పం చుకున్న బిసి బిడ్డను గుర్తించి, గెలిపిం చుకునే బా ధ్యత ప్రతీ ఒక్కరూ ఓటు రూపంలో మీ సహకారాన్ని అందిం చినందుకు రుణ పడి ఉన్నామని అన్నారు. పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, అభిమా నులు, అన్ని వర్గాల ప్రజలు, సోషల్ మీడియా వారియర్స్ కూడా అహర్నిషలు కష్టపడి పని చేసి ఆది శ్రీనివాస్ గెలుపు కోసం శ్రమించిన వారందరికీ అభినం దనలు తెలిపారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృ త్వంలో ఎప్పటి లాగే అందరితో కలిసి మండలంలో ఉన్న అన్ని గ్రామాల సమస్యల పరిష్కా రం కోసం అందరం సమష్టిగా అంకిత భావంతో పని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు పులి రేణుక సత్యం, వేల్పుల వనజా దేవస్వామి, మేకల గణేష్, సర్పంచ్‌లు నేతికుంట జలపతి, అంచ సుమా శ్రీహరి రెడ్డి, నాయకులు గొట్టే ప్రభాకర్, పొద్దుపొడుపు లింగారెడ్డి, అంచరాంరెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, ముస్కు పద్మ మల్లారెడ్డి, బొజ్జ మల్లేశం, ధర్మపురి శ్రీనివాస్, ఇందూరి మధు, రవీందర్ రెడ్డి, పుల్కం మోహన్, ఏసుదాసు, ప్రసాద్, దూది శ్రీనివాస్, మనోహర్, గంట మల్లేశం, వేణు, అజయ్, రంజిత్, బాల్ రెడ్డి, నాగం శ్రీను, ఆవారు రమేష్, లచ్చయ్య, సలీం, శంకర్, దశరథం, భూమేష్, రాము, తిరుపతి తదితరులున్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



రాజ్యాంగ నిర్మాత, సామాన్యుడికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత దేశానికి అతి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి సామాన్యుడికి ఓటు అనే ఆయుధాన్ని కల్పించిన అంబేద్కర్‌ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అంబేద్కర్ అందించిన ఓటు అనే ఆయుధం ద్వారానే వేములవాడ నియోజక వర్గంలో బిసి బిడ్డ అయిన ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందారని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఆయన అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, ఎంపిటిసిలు పులి రేణుక సత్యం, వేల్పువ వనజా దేవస్వామి, మ్యాకల గణేష్, సర్పంచ్‌లు నేతికుంట జలపతి, అంఛసుమా శ్రీహరి రెడ్డి, నాయకులు గొట్టే ప్రభాకర్, పొద్దుపొడుపు లింగా రెడ్డి, అంచరాంరెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, ముస్కు పద్మా మల్లారెడ్డి, బొజ్జ మల్లేశం, ధర్మపురి శ్రీనివాస్, ఇందూరి మధు, రవీందర్ రెడ్డి, పుల్కం మోహన్, ఏసుదాసు, ప్రసాద్, దూది శ్రీనివాస్, మనోహర్, గంట మల్లేశం, వేణు, అజయ్, రంజిత్, బాల్ రెడ్డి, నాగం శ్రీను, ఆవారు రమేష్, లచ్చయ్య, సలీం, శంకర్, దశరథం, భూమేష్, రాము, తిరుపతి తదితరులున్నారు.

## వైభవంగా చండియాగం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ మహంకాళీ మహాలక్ష్మి భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా బుధవారం చండియాగం వైభవంగా జరిగింది. మొదట ఆవాహిత దేవతాపూజ, మహాస్నపనం, మూలమంత్ర అనుష్ఠానములు, ధాన్యాధివాసము, కుంకుమార్చనలు, ఫలపుష్పాధివాసములతో పాటు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పురోహితులు రాచర్ల పార్ధసారధి శర్మలతో పాటు వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛరణలతో చండియాగం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో చండియాగంలో పాల్గొని మంగళహారతులు సమర్పించారు. ఆలయ కమిటి నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మొక్కు చెల్లించుకున్న మాజీ జడ్పిటిసి దంపతులు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఘన విజయం సాధించడం పట్ల ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం ప్రేమలత దంపతులు, ముదిరాజ్ కుల పెద్ద మనిషి కందుల సమ్మయ్య ఆయన కుటుంబ సభ్యులు బుధవారం మొక్కులు చెల్లించుకున్నారు. మరోసారి ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గెలిపించిన మంథని, ముత్తారం ప్రజలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెగడ కుమార్, యూత్ అధ్యక్షుడు మునిగాల నవీన్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు బక్కతట్ల కుమారస్వామి, గ్రామ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం పోరాడిన యోధుడు అంబేద్కర్

ముత్తారం, ప్రభాతవార్త.

అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజ య్యలు అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి వారు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు గాధం ఎనివాస్, మండల యూత్ ఉపాధ్యక్షుడు బోడ రత్నాకర్, మాజీ సర్పంచ్ తాటిపాముల వకులా రాణి శంకర్, వార్డు సభ్యులు గుడి రాములు, సంకుర్తుల ప్రకాష్, జక్కుల రమేష్, అలగం సంపత్, ఎడవేన రాజయ్య, అమ్ము వెంకటస్వామి, మధూకర్, రాజ్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలున్నారు.



## గుర్తింపు సంఘంగా బిఎంఎస్‌ను ఆశీర్వదించండి

- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి గుర్తింపు కార్మిక సంఘంగా సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్‌ను గెలిపించాలని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కార్మికులను కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై యూనియన్ గేట్ మీటింగ్ బుధవారం జరిగింది. ముందుగా మైసమ్మ తల్లి గుడిలో ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణి సంస్థకు రావాల్సిన రాష్ట్ర ప్రభుత్వ బకాయిలను చెల్లించే విధంగా బిఎంఎస్ కృషి చేస్తుందని, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యంకు కృషి చేస్తామని, సింగరేణి కార్మికుల పిల్లల చదువులకు కేంద్రీయ విద్యాలయాల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. మారు పేర్ల మార్పిడి అయ్యేలా కూడా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.సారంగపాణి, ఆకుల హరిణ్, తాట్ల లక్ష్మయ్య, సంగాని సాంబయ్య, తడగొండ నర్సయ్య, రాపోలు వజ్రవేణు, చీకట్ల మల్లేశం, ఆరెల్లి శ్రీకాంత్, గునిగంటి మల్లేష్, జూపాక రాజయ్య, కొండిల్ల రాజేశం, బండారి శ్యాంసుందర్ తదితరులున్నారు.

## ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని నియమించడం పట్ల హర్షం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సమర్ధవంతంగా పని చేసి, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావడానికి విశేష కృషి చేసిన రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధిష్టానం నియమిచడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా మ్యానిఫెస్టోను రూపొందించి రాష్ట్రంలో అత్యధిక స్థానాలు రావడానికి కృషి చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు క్యాబినేట్‌లో కీలక మంత్రిత్వ శాఖ ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగుతూ రామగుండం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ సాధించిన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కూడా ఉన్నత మైన స్థానం కల్పించాలని వారు ఆకాంక్షించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ బిర్.అంబేద్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జె.రాజేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌కె.లాయక్ అలీ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ జీవితం, విద్యా, వారి పోరాటం గురించి ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# భోధన నైపుణ్యాల పెంపుకు పాఠశాల సముదాయ సమావేశాలు

బుగ్గారం, ప్రభాతవార్త :
బోధన నైపుణ్యాలు మెరుగుపరుచుకునేందుకు పాఠశాల సముదాయ సమావే శాలు దోహదపడతాయని మండల విద్యాధికారి బత్తుల భూమయ్య పేర్కొ న్నారు. బుధవారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశాన్ని ఎంఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉపాధ్యాయులు సము దాయ సమావేశాల్లో నేర్చుకున్న మెలకువలను తరగతి గదిలో సద్వినియోగ పరచుకోవాలని కోరారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిం చారు. ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి, మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్ రాజేష్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పురుషోత్తం, మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లి కూతురికి ఆర్థిక సహాయం

బుగ్గారం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కొడిమ్యాల రాజేష్-జమునల రెండవ కూతురు రమ్య వివాహం సందర్భంగా కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా వేముల సుభాష్ వారికి 10 వేల రూపాయలను బుధవారం అందజేశారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి సాయమందించారు. ఇటీవలే తమ్ముడిని కోల్పోయిన దు:ఖంలో ఉన్నప్పటికీ సుభాష్ సాయం చేయడాన్ని జగిత్యాల జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు, చందయ్యపెల్లి సర్పంచ్ ఎన్నం కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పలువురు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సా గౌడ్, రాజిరెడ్డి, లింగన్న, సికిరి అంజి, కైలాసం తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :
విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయని మల్లాపూర్ మండల నోడల్ అధికారి కేతిరి దామోదర్ రెడ్డి తెలిపారు. బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు నూతన విధానాలతో శిక్షణలిస్తూ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు వర్క్ పుస్తకములను కూడా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని తెలిపారు. శిక్షణ ముగింపులో ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణలు విద్యాబోధనలో ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కిరణ్, రాజేష్, సిఆర్‌పిలు దేవయ్య, మహేష్‌లు 39మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్

గోదావరిఖని, ప్రభాతవార్త.
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కాంపల్లి సతీష్ హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సభా అధ్యక్షత ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ వహించగా, కార్యక్రమంలో నాయకులు మంథని లింగయ్య, రామస్వామి, దుబాసి బొందయ్య, బూడిద మహేందర్, కనుకుంట్ల సమ్మయ్య, గొర్రె నర్సింగ రావు, అశోక్, హరీష్ తదితరులున్నారు.



## పేదింటి పెళ్లి కూతురికి ఆర్థిక సహాయం

బుగ్గారం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కొడిమ్యాల రాజేష్-జమునల రెండవ కూతురు రమ్య వివాహం సందర్భంగా కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా వేముల సుభాష్ వారికి 10 వేల రూపాయలను బుధవారం అందజేశారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి సాయమందించారు. ఇటీవలే తమ్ముడిని కోల్పోయిన దు:ఖంలో ఉన్నప్పటికీ సుభాష్ సాయం చేయడాన్ని జగిత్యాల జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు, చందయ్యపెల్లి సర్పంచ్ ఎన్నం కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పలువురు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సా గౌడ్, రాజిరెడ్డి, లింగన్న, సికిరి అంజి, కైలాసం తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త :
ధర్మపురి మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకల్ని బుధవారం



ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజాప్రతినిధులు, అధికారులు అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు గురించి గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు.

## మాజీ టిఎన్‌జీవో అధ్యక్షునికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లికి వచ్చిన మాజీ టిఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు, టిఎస్‌పిఎస్‌సి సభ్యుడు కారం రవీందర్ రెడ్డి, టిఎన్‌జీవో మాజీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ హమీద్‌ని, టిఎన్‌జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డిని, ఎక్సైజ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రాజయ్యని, ఎక్సైజ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రాజయ్యని బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా టిఎన్‌జీవో అధ్యక్షులు, ఉద్యోగుల జెఏసి చైర్మన్ బొంకూరి శంకర్, అసోసియేట్ అధ్యక్షులు నూగూరి శ్రీధర్, ట్రెజరర్ ఆదేపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, అర్బన్ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, అడ్ల పురుషోత్తం రెడ్డి, మనోహర్‌రెడ్డి, అక్కపల్లి ప్రేమ్ సాగర్, కొంతం సురేష్ తదితరులున్నారు.



# జగిత్యాల వార్త

## సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌ను ఆహ్వానించడం హర్షణీయం

-రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :
గురువారం జరుగుతున్న నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింహరావును ఆహ్వానించడాన్ని సీనియర్ సిటిజన్స్‌కు కొత్త ప్రభుత్వం సముచిత గౌరవ మిచ్చినట్లయిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో మాట్లాడారు. కొత్తగా ఏర్పాటు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వంకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తమ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సిటిజెన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని, ఆర్టీసి బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రభుత్వం గుర్తించిన అసోసియేషన్ తమది ఒక్కటేనని, ప్రతి జిల్లా కేంద్రంలో, రాజధాని హైదరాబాద్‌లో సీనియర్ సిటిజెన్స్ పేరిట తమ అసోసియేషన్‌కు ప్రభుత్వం తరపున భవనం నిర్మించి ఇవ్వాలని, ప్రతి జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో సీనియర్ సిటిజన్స్ ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని తమ అసోసియేషన్ కొత్త ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, హన్మంత్‌రెడ్డి, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొయ్యడ సత్యనారాయణ, పూసాల అశోక్‌రావు, కోశాధికారి వెలుముల ప్రకాష్ తదితరులున్నారు.

## దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మహాకవి పోతనకాలనీలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సభను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్‌టిఎం వ్యవస్థాపక బుద్దిస్టులు కెఎల్.బహుజన్, విశిష్ట అతిథిగా భారతీయ బౌద్ధ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ మాస రాజయ్య, మరో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్ హాజరయ్యారు. సభా అధ్యక్షులుగా సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ సినయర్ వైస్ ప్రెసిడెంట్ అడకాపురం చంద్రమౌళి వహించగా, కెఎల్.బహుజన్ జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథులు మాస రాజయ్య, సొప్పదండి దుర్గాప్రసాద్‌లు బేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబా సాహేబ్ అంబేద్కర్ భారత దేశానికి స్వేచ్ఛ, స్వతంత్రాలను కావాలని తన జీవిత కాలమంతా తన కుటుంబాన్ని సైతం లెక్క చేయకుండా తన భార్య పిల్లలను పోగొట్టుకొని కూడా దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. దేశంలోని అందరూ బాబాసాహేబ్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకునూరు రాజయ్య, బొత్స శంకర్, బి.సదానందం, ఆకునూర్ బాలంకూస్ తదితరులున్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

రాయపర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త
భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వాదులు పూలమాల వేసి నివాళ్లర్పించారు.

# రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :





భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న అవార్డు గ్రహీత, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకుని డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ప్ర భుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయితీల్లో, పాఠశాలల్లో, అంబేద్కర్ సంఘాల, యువజన



సంఘాలు, యూత్‌ల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రప టాలకు పూలమాలలు వేసి బుధవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ కుమార్ పూల మాల వేసి ఘన నివాళుల ర్పించారు. అలాగే మెట్‌పల్లి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లోని విగ్రహానికి మార్కజ్ ఇంతేజామి కమిటి మిల్లతే ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఐతే సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారాని తెలిపారు. సమాజంతో ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేశారాన్నారు అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. సమాజంలో అసమానతలు లేవని అందరూ సమానమేనని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో...

భారతరత్న అవార్డు గ్రహీత, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకుని మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అని న్ని గ్రామాల్లో, గ్రామ పంచాయితీల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ సంఘాల, యువ సంఘాల ఆధ్వర్యంలో విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అంబేద్కర్ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భారత దేశానికి రాజ్యాంగాన్ని రచించి అందించారని తెలిపారు. ఆయన అందించిన రాజ్యాంగం ప్రకారమే ఈ రోజు దేశ వ్యాప్తంగా దళితులు, గిరిజనులు, బడుగు, బలహీనవర్గాల పేదలందరికీ రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని, ఆయన రచించి రాజ్యాంగంలో దళితులు, గిరిజనులకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఉపాధి పరంగా ఫలాలు అందడం వల్లనే మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల ప్రజలు రాజ్యాంగ హక్కుల అమలు కోసం చైతన్యవంతం కావాలని, అందుకోసం పోరాటాలు చేయాల్సి ఉంటుందని అన్నారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లిమల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, జిల్లా కోశాధికారి సంకె రాజు తదితరులున్నారు.

# దేశ భద్రత దళంలోకి వెళ్లే అవకాశంను యువత సద్వినియోగం చేసుకోవాలి

**- యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**ఎస్ఎస్‌సిజిడి ఉచిత ఫిజికల్ శిక్షణ ప్రారంభం**

వేములవాడ, ప్రభాతవార్త.



దేశ భద్రత దళంలోకి వెళ్లే అవకాశంను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎస్‌సిజిడి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ అన్నారు. వేములవాడ పట్టణ కేంద్రంగా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సిజిడికి సంబంధించిన ఉచిత ఫిజికల్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కానిస్టేబుల్ గొడిశెల రాజశేకర్ గౌడ్ మాట్లాడుతూ దేశ భద్రత దళాలు అయిన ఏడు విభాగాలు బిఎస్ఎఫ్ 6174 ఉద్యోగాలు, సిఐఎస్ఎఫ్ 11025, సిఆర్‌పిఎఫ్ 3337, ఎస్ఎస్‌బి 635, ఐటిబిపి 3189, అస్సాం రైఫిల్స్ 1490, 07, ఎస్ఎస్ఎఫ్ 296 మొత్తం 26,146 ఉద్యోగాలు గల భారీ నోటిఫికేషన్‌ను యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని, దేశ రక్షణలో ఉద్యోగం పొందాలని యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని కోరారు. ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ అప్లికేషన్ నవంబర్ 24 నుంచి డిసెంబర్ 31 వరకు చేసుకోవచ్చని, 18-23 సంవత్సరాలున్న అవివాహిత యువతీ, యువకులు అర్హులని, ఎంపిక ప్రక్రియలో ముందు ఎగ్జామ్స్, తరువాత ఫిజికల్, చివరగా మెడికల్ టెస్ట్‌ల ఆధారంగా ఉంటుందని తెలిపారు.

మెట్‌పల్లి వార్త

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని జగిత్యాలలో మల్లాపూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ముచ్చటించారు. రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ చర్చించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మామిడి రాజశేఖర్‌రెడ్డి, ఎండి జాఫర్, పొన్నం భూమనందం, ఇప్పపల్లి గణేష్, రహీమ్, గోపిడి నరేష్, మొగిలి రాజేందర్, నరేష్, ఎండి ఆజీమ్, తదితరులున్నారు.

# టిఆర్‌టిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా గుర్రం రాజు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో టిఆర్టీఎఫ్ మండల శాఖ ఎన్నికలు బుధవారం జరిగాయి. కాగా అధ్యక్షుడిగా గుర్రం రాజు (పాత దాంరాజ్‌పల్లి), ప్రధాన కార్యదర్శిగా మద్దెల రాజర్సతం(వేంపల్లి), జిల్లా కౌన్సిలరులుగా జంగ గంగాధర్, కుంట భూమేశ్వర్, నేరెళ్ల ప్రశాంత్, రామన్, మహిపాల్, నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా తొట లింగన్న, ఉపాధ్యక్షుడిగా మొబిన్, గోవర్ధన్, కీర్తి, అదనపు ప్రధాన కార్యదర్శిగా నలిన్‌కుమార్, కార్యదర్శులుగా రాజశేఖర్, ఆంజనేయులు, శారదలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కార్యవర్గం మాట్లాడుతూ నూతనంగా ఏర్పడుతున్న ప్రభుత్వంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే కాలంలో ప్రభుత్వ బదులను బలోపేతం చేయాలని, ఆగిపోయిన ప్రమోషన్లను, ట్రాన్స్ ఫార్మర్లను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన డా.కల్వకుంట్ల సంజయ్‌ని పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పలువురు కుల సంఘాల సభ్యులు, ఉన్నతాధికారులు బుధవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి మహిళా ఆర్పి విభాగం, కోరుట్ల మహిళ ఆర్పి విభాగంకు చెందిన మహిళలు శాలువ, పూలమాలలో ఎమ్మెల్యేను సన్మానించి నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, మేనేజర్, ఉన్నతాధికారులు, ఆర్పి సీఈఒ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-మరిమడ్లలో 2వ రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభం**
**-జడ్పీ చైర్ పర్సన్ అరుణ**

కోనరావుపేట, ప్రభాతవార్త:






విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల 2వ రాష్ట్ర స్థాయి క్రీడలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. క్రీడల్లో గెలుపుఓటములు సహజమని, క్రీడల ద్వారా మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంటారని అన్నారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, ఆటలు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి ఆటలో పట్టుదలతో కృషి చేస్తే విజయం సొంతమవుతుందనీ అన్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో కూడా రాణించాలన్నారు. పక్కా ప్రణాళికలతో చదువుకుంటే ఉన్నత స్థాయిలో నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య, సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ రేణుక, ప్రిన్సిపాల్ భాస్కర్, ప్యాక్స్ చైర్మన్ బండనర్సయ్య, నాయకులు రాఘవరెడ్డి, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్జన్న గెలుపుతో మొక్కులు చెల్లించుకున్న యాదవ సంఘం నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ.... పెద్దపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడిగా చింతకుంట విజయ రమణ రావు ని నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికలకు ముందు యాదవుల ఆరాధ్యదైవం శ్రీ మల్లిఖార్జున స్వామికి మొక్కుకున్న సందర్భంగా మా కోరికను మన్నించి స్వామి వారు విజ్జన్నను భారీ మెజార్టీతో గెలిపించినందుకు బుధవారం మొక్కులు చెల్లించుకున్నామని తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరగబోయే మంత్రి వర్గంలో విజ్జన్నకు మంత్రిగా స్థానం లభించాలని స్వామివారిని మొక్కుకున్నారు. అనంతరం భక్తులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు తమ్ముడబోయిన ఓదెలు యాదవ్, యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందనవేని రాజేందర్ యాదవ్, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, జూలపల్లి సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దరవేని నర్సింహ యాదవ్, జంగం కొమురయ్య యాదవ్, గుండేటి సదయ్య, ఆవుల మల్లేష్, కొప్పుల కృష్ణ యాదవ్, కొమ్ము సంపత్ యాదవ్, తొట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బ్లాక్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి, మండల పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటిసి ఆదిరెడ్డి, లంబాడిపల్లి సర్పంచ్ తిరుపతి, పోతారం సర్పంచ్ హరీష్, మల్యాల ఎంపిటిసి ఆగంతం రవళి, వంశీధర్, ముత్యంపేట మాజీ సర్పంచులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పోచయ్య, టౌన్ ప్రెసిడెంట్ వినయ్, సంజన, మల్లిఖార్జున్, నరసింహా రెడ్డి, ముత్యాల నక్క, అనిల్, మిలిటరీ శ్రీను, ఇమామ్, హరినాథ్, రామాంజనేయులు, అంజయ్య, దిండు ప్రవీణ్, సుదర్శన్ బాబు, అరుణ్, వెంకన్న, మల్లేశం, ప్రశాంత్, జాఫర్, శంషొద్దీన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కల్వశ్రీరాంపూర్, ప్రభాత వార్త:

కల్వశ్రీరాంపూర్ మండలంలో బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జాహెద్ పాషా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అంబేద్కర్ తన జీవితమంతా నిరుపేదల అభ్యున్నతి కోసం, అధిపత్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన సిద్ధాంతాలు ఇప్పటికి, ఎప్పటికి అమరత్వాన్ని పొంది ఆదర్శప్రాయంగా నిలిచాయన్నారు. అంబేద్కర్ ఏదో ఒక అస్తిత్వానికి చెందినవాడు కాదని, అందరివాడుగా చరిత్ర పుటల్లో చిరస్మరణీయంగా లిఖించబడ్డారని కొనియాడారు. అందరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయాలను నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్, వైస్ ఎంపిపి శిరీష, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజవేనా సదయ్య, వివిధ పార్టీల నాయకులు మాదాసి సతీష్, మునీర్, ఆడెపు రాజు, అల్లం దేవేందర్, బంగారు రమేష్, చిలివేరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..

**-కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా**

కోనరావుపేట, ప్రభాతవార్త:



భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ పొందాలన్నారు. దేశానికి గొప్ప మహనీయుడు అంబేద్కర్ అడుగు జాడలో పయనించాలన్నారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపాల్, భాస్కర్, శంకర్, అశోక్, లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్త వద్ద అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు బుధవారం పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తర్రె ప్రభలత మట్లాడుతూ భారతదేశంలో కుల వ్యవస్థను నిర్మూలించేందుకు అంబేద్కర్ తన జీవితకాలం కృషి చేశారన్నారు. అంబేద్కర్ అతిపెద్ద, అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించి మన దేశానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో ఉచిత వైద్య శిబిరంకు స్పందన

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో బుధవారం కరీంనగర్ కు చెందిన సన్ షైన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు, సిబ్బంది వచ్చి పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అపూర్వ, వైద్య సిబ్బంది తోపాటు పంచాయతీ కారోబార్లు రాజేశ్వర్ రావు, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి ఇచ్చాం..యువ సారధ్యానికి అవకాశం ఇస్తాం

**నాయకత్వంలోను యువతకు 66 శాతం అవకాశాలు కల్పిస్తాం**

**కారుణ్య నియామాకాలను పునరుద్దరించిన ఘనత కేసీఆర్ దే**

**కేసీఆర్‌తో సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు**

**ఎమ్మెల్సీ కవిత తో టీబీజీకేఎస్ నేతల భేటి**

**ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ**



**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించామని,అదే స్ఫూర్తితో నాయకత్వ సారధ్యంలోనూ యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు,బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.సింగరేణి ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ.వెంకట్రావ్,ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య బుధవారం నాడు హైదరాబాద్ లో కవిత ను కలిసి అనుసరించాల్సిన వ్యూహాలు,సన్నద్ధత గురించి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ సింగరేణి కార్మికులు,ఉద్యోగుల్లో 50 శాతం ఉన్నారు కాబట్టి తమ యూనియన్ లో యువనాయకత్వానికి ప్రాదాన్యం ఇస్తామని,66 శాతం వరకు నాయకత్వ బాధ్యతల్లో అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.1998 లో ఆగిపోయిన కారుణ్య నియామాకాలను 2018 లో కేసీఆర్ తిరిగి పునరుద్దరించి వేలాది మందిని నియమించారని పేర్కొన్నారు.జాతీయ సంఘాల కారణంగా 1998 వరకు కారుణ్య నియామాకాలకు గండి పడిందని అన్నారు.కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని స్పష్టం చేశారు.సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని నొక్కిచెప్పారు.సంస్థను లాభాలబాట పట్టించడానికి,సంస్థ ఎదుగుదలకు,కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని,సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటే కార్మికులకు న్యాయం జరుగుతుందని,కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాది కల్పించారని తెలిపారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని గుర్తు చేశారు.1999-2000 లో లాభాల్లో కార్మికులకు కేవలం 10శాతం వాటా ఉండేదని,తెలంగాణ ఏర్పడినప్పుడు 18 శాతంగా ఉండేదని దాన్ని కేసీఆర్ 32 శాతానికి పెంచారని వివరించారు.తద్వార కార్మికుల కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లబించిందని తెలియజేశారు.ఉద్యోగుల పదవి విరమణ వయస్సు 60 నుంచి 61 కి పెంచామని గతంలో సమ్మె చేస్తే సంస్థ జీతం ఇచ్చేది కాదని,తెలంగాణ ఉద్యమ సమయంలో 35 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో పాల్గొన్న వారికి రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పూర్తి జీతం ఇచ్చారని ప్రస్తావించారు. కార్మికుల తల్లిదండ్రులకు కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించడం,క్వార్టర్స్ లో నివసించే వారు బేసిక్ 1శాతం సంస్థకు చెల్లించాలన్న నిభందనను కేసీఆర్ రద్దు చేశారని,డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి 25 లక్షలు చెల్లించాలన్న నిర్ణయం,కార్మికులు మెడికల్ అన్ ఫిట్ అయితే వేతన రక్షణ కల్పించడం,సొంత ఇల్లు నిర్మించుకునే వారికి 10 లక్షల వరకు సంస్థనే వడ్డీ భరించడం,ఐఐటీ,ఐఐఎం వంటి సంస్థల్లో చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రియంబర్స్ మెంట్ వంటి విప్లవాత్మకమైన కార్మిక సంక్షేమ నిర్ణయాలను కేసీఆర్ తీసుకున్నారని కవిత వివరించారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్**





**కోరుట్ల, ప్రభాతవార్త :** రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద 67వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడిచి అంబేద్కర్ ఆశయాన్ని నిలబెట్టాలన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార ్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బలిజ పద్మరాజరెడ్డి, బద్ది సుజాతమురళి, గంధం గంగాధర్, పేర్ల సత్యం, గుండోజి శ్రీనివాస్, జిందం లక్ష్మీనారాయణ, అన్వర్, సజ్జు, అధికారులు, అంబేద్కర్ సంఘం, బీఆర్ఎస్ నాయకులు ఉయ్యాల నర్సయ్య, శోభన్, ప్రభాకర్, ఆడెపు మధు, బాబా, రహీం, శేఖర్, మురళిలు అంబేద్కర్ మాల, మాదిగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో...** భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బీజేపీ పక్షాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబ్కేర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితమిచ్చారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తియని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, కార్యదర్శి గుద్దేటి రాజేందర్, ఎర్ర రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, బీజేవైయం పట్టణాధ్యక్షుడు కలాల సాయిచంద్, శ్రవణ్, సచిన్, మాదేష్, బాపురావు, సంజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కేటిఆర్



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం సముద్రాలింగాపురం గ్రామ సర్పంచ్ మోతే రాజిరెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ బుధవారం రాత్రి పరామర్శించారు. రాజిరెడ్డి తండ్రి మోతే రాములు పదిహేను రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని కెటిఆర్ పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బీఆర్ఎస్ పార్టీకి మెజార్టీ స్థానాలు రాక మనస్థాపంతో గుండెపోటుతో మంగళవారం హఠన్మరణం చెందిన మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఆవునూరి దేవయ్య కుటుంబాన్ని కెటిఆర్ పరామర్శించి వారిని ఓదార్చారు. దేవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా నిలుస్తానని వారికి భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కామిడి సదాశివరెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, కమ్మరి రాజారాంలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ సాహస శిబిరానికి ఎంపికైన కోరుట్ల రామకృష్ణ కళాశాల విద్యార్థి




**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగే జాతీయ సాహస శిబిరానికి శాతావాహన యూనివర్సిటి కరీంనగర్ తరుపున నల్కొంగ, హిమచల్‌ప్రదేశ్‌లో నిర్వహించబోయే నేషనల్ అడ్వెంచర్ క్యాంప్‌కి స్థానిక రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ప్ యాగండ్ల వికాస్ ఎంపికయ్యాడు. డిసెంబర్ 30న హిమాచల్‌ప్రదేశ్‌లో వారం రోజుల పాటూ నిర్వహించే శిబిరానికి ఎంపికైన విద్యార్థినికి కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియఅంజయ్యగౌడ్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ కొప్పుల భూమారెడ్డి, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మీరు ఎంత తోసినా, స్టార్ట్ కానంటూ మొరాయించిన ఆర్‌టీసీ ఎక్‌ప్రెస్ బస్సు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** మీరు ఎంత తోసినా నేను స్టార్ట్ కానంటూ మొరాయించి కూర్చున్న ఆర్‌టీసీ బస్సును ప్రయాణీకులు, బాటసారులు, వాహనదారులు ఆశ్చర్యంగా చూశారు. ఇంతకీ ఎక్కడ అనుకుంటున్నారా ఈ దృశ్యం ? హుస్నాబాద్‌కు వెళ్లే ఆర్‌టీసీ ఎక్స్‌ప్రెస్ బస్ బుధవారం రోజున సుందరగిరిలోని హుజురాబాద్ ఎక్స్ రోడ్ వద్ద టెక్నికల్ సమస్యతో హఠాత్తుగా ఆగిపోయింది. ప్రయాణీకులతో ఉన్న ఈ బస్సు అర్థాంతంగా ఆగిపోవడంతో ప్రయాణీకులు, ఇతరులు తలా ఒక చేయి వేసి వెనిక్కి ముందుకు తోశారు స్టార్ట్ ఆవుతుందేమోనని. కానీ వారి శ్రమ ఫలించకపోవడంతో ఎక్స్‌ప్రెస్ బస్సును అక్కడే వదిలేసి బస్సులో ఉన్న ప్రయాణీకులను మరో ఆర్డినరీ బస్సులో ఎక్కించి హుస్నాబాద్ బస్టాండుకు తరలించారు. బస్సు ఈ విధంగా మొరాయించడం చూసిన ఇతర ప్రయాణీకులు ఆర్‌టీసీ అంటే అబ్బో అనడమే కాదు, సమయానికి గమ్యస్థానం చేరాల్సిన ఆర్‌టీసీ బస్సులు ఇలా ప్రయాణీకులను గమ్యానికి చేర్చక ముందే టెక్నికల్ సమస్యలతో ఇబ్బంది పెట్టడం కరెక్టు కాదని అంటున్నారు.



# బహుజనులకు రాజ్యాధికారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చివరి కల

**- బిఎస్‌పి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బహుజనులకు రాజ్యాధికారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చివరి కలని బిఎస్‌పి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిఎస్‌పి పెద్దపల్లి అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంఇ కార్యక్రమాన్ని స్థానిక బసా ్టండ్ వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిఎస్‌పి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష హాజరై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు వినియోగించుకొని ఒక నిరంకుశ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి మరొక ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, ఇలాంటి అవకాశం ఇచ్చింది బాబా సాహేబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ఇచ్చారని, మరొకసారి రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బహుజనుల బిఎస్‌పి జెండా ఎగురవేసి రాష్ట్రంలో బిఎస్‌పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, జిల్లా మహిళా కన్వీనర్ పూరెళ్ల స్వప్న గౌడ్, ప్రధానకార్యదర్శి సతురి అనిల్, పట్టణ అధ్యక్షులు రామిళ్ల శారద, పట్టణ ఉపాధ్యక్షులు మాచర్ల బబ్లూ, పట్టణ మాజీ కౌన్సెలర్ మర్రిపల్లి సతీష్, బిసి సంక్షేమ సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సిరవేన స్వప్న, బిఎస్‌పి నాయకులు బొంకూరి సాగర్, బొంకూరి అన్వేష్, పల్లె ప్రశాంత్, ముదికొండ వెంకటేష్, సోహెల్, శ్రావణ్ తదితరులున్నారు.

# అణగారిన వర్గాల దిక్సూచి అంబేద్కర్

**- అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న మోదీ ప్రభుత్వం**
**- దళిత, బడుగు, బలహీన, అగ్రవర్ణ పేదల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం కావాలి**
**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**
**- అంబేద్కర్‌కు ఘన నివాళులు**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బీసీ సహా అణగారిన వర్గాలకు దిక్సూచి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత, బడుగు, బలహీన, అగ్రవర్ణాల్లోని పేదల అభ్యున్నతి దిశగా కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచే ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని, కేసీఆర్ ప్రభుత్వమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, పేద వర్గాల దిక్సూచి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని, అంబేద్కర్ ఉన్నోడు కాదు, అగ్ర కులస్తుడు కాదు, చిన్నప్పటి నుండే కష్టపడి చదువుకుని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితం ధారపోసిన వ్యక్తి అని, తనలాగ రాబోయే తరాలు ఇబ్బంది పడకూడదని అనేక సంస్కరణలు తీసుకొచ్చిన నేత అని, అణగారిన వర్గాల దిక్సూచి అంబేద్కర్ అని ఐక్యరాజ్యసమితి పొగిడిందంటే అంబేద్కర్ గొప్పతనం అర్ధం చేసుకోవాలని అన్నారు. ప్రపంచంలో ప్రజాస్వామ్యం రోజురోజుకూ సన్నగిల్లుతున్న తరుణంలో అందుకు భిన్నంగా 140 కోట్ల భారత దేశంలో ప్రజాస్వామ్యం ఫరిఢవిల్లుతుందంటే అందుకు అంబేద్కర్ రాజ్యాంగమే కారణం అని, సంక్షేమ ఫలాలు చివరి వ్యక్తి వరకు అందించాలనే ఉద్దేశంతో అంత్యోదయ సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి అంబేద్కర్ అని, దేశ విభజనను, 370 ఆర్టికల్‌ను వ్యతిరేకించిన వ్యక్తి అంబేద్కర్ అని, 370 ఆర్టికల్‌ను రద్దును వ్యతిరేకించిన పార్టీ కాంగ్రెస్ అని, అంబేద్కర్‌ను ఓడించిన పార్టీ కాంగ్రెస్ అయితే అంబేద్కర్‌కు భారత రత్న ఇచ్చేలా చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు. అంబేద్కర్ జన్మించిన, మరణించిన, నివసించిన, చదువుకున్న స్థలాలను పంచ్ తీర్థాలుగా తీర్చిదిద్దిన పార్టీ బీజేపీ అని, అంబేద్కర్ ఆలోచన, ఆశయాలను కొనసాగిస్తున్న పార్టీ బీజేపీ అని అన్నారు. దళితులు ఉద్యోగాలిచ్చే స్థాయికి రావాలనే లక్ష్యంతో ఏటా 1.25 లక్షల మంది దళితులను పూచికత్తు లేని రుణాలిచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్న పార్టీ బీజేపీ అని, దళిత, గిరిజనులను రాష్ట్రపతిని చేసిన పార్టీ బీజేపీ అని, కేబినెట్‌లో 12 మంది దళితులకు స్థానం కల్పించిన పార్టీ బీజేపీ అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేటాయించిన ఇండ్లలో అత్యధికంగా దళిత, బడుగు, బలహీనవర్గాలే లబ్ధి పొందుతున్నాయని, జన్ ధన్ ఖాతాల్లో అత్యధికంగా దళితులే లబ్ధి పొందుతున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాల్చిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించి దాఖలాల్లేవ్ అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్నే తిరగరాయాలంటూ అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా ఆయన స్ఫూర్తిగా భిన్నంగా నియంతలా వ్యవహరించిన కేసీఆర్ సర్కార్‌ను ప్రజలు గద్దె దించిన విషయాన్ని నేటి పాలకులు గుర్తుంచుకోవాలని, కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దళిత, బడుగు, బలహీన వర్గాలతోపాటు అగ్రవర్ణాల్లోని పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

# భారతదేశంలో ఎన్నికల నిర్వహణకు పునాది వేసిన మహానీయుడు అంబేద్కర్

**- బీజేపీ రాష్ట్ర నాయకుడు దుర్గం మారుతి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దుర్గం మారుతి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పొలసాని సుగుణాకర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కరీంనగర్ కోర్టు చౌరస్తాలో గల వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కరీంనగర్ పట్టణం రేకుర్తి 18వ డివిజన్ పరిధిలో గల శివ సాయి వృద్ధుల కేంద్రంలో(ఆశ్రమంలో) పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సుగుణక్కరావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అత్యంత పెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని మనకు అందించారని, అదేవిధంగా రాజ్యాంగం ఇచ్చినటువంటి ఎలక్షన్ విధానంలో ఎలాంటి రక్తపాతం లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా భారతదేశంలో ఎన్నికల నిర్వహణకు పునాది వేసిన మహానీయుడని వారిని కొనియాడారు. ఆయన మనకు అందరికీ స్ఫూర్తి ప్రధాత అని, భవిష్యత్ తరాల వారు ఆ మహానీయుడి అడుగుజాడల్లో నడిచి సమాజానికి ఉపయోగపడేటువంటి కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములు కావాలని, భారతీయులంతా సమ భావమనే నినాదంతో కలిసిమెలిసి ముందుకు పోవాలని, అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులని, వారి 67వ వర్ధంతి జరుపుకోవడం, అలాగే వారిని స్మరించుకోవడం అనేది మన అందరి యొక్క బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దుర్గం మారుతి నేత,(ఎస్సీ మోర్చ రాష్ట్ర సీనియర్ నాయకులు), సీనియర్ నాయకులు తాడూరి బ్రహ్మం, బాసం కుమార్, పిట్టల సత్యనారాయణ, కే.తిరుపతి, రాచమల్ల రవీందర్ రెడ్డి, కనకం ఆంజనేయులు(ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు), గొల్లపల్లి తిరుపతి, హరికృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ టైనీటాట్స్ విద్యార్థుల ఉదారత

**- వృద్ధులకు, అనాధ పిల్లలను నిత్యావసరాలు పంపిణీ**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పవిత్రమైన కార్తీకమాసంలో మానవసేవయే మాధవసేవగా భావించి కరీంగనర్ అల్ఫోర్స్ టైనీటాట్స్, వావిలాలాపల్లి పాఠశాలలో బుధవారం 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమవంతు సహాయంగా ఆనాధ ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు, అనాధ పిల్లలకు నిత్య అవసరాలు అయినటువంటి బియ్యం, పప్పులు, వంట నూనెలు, చక్కెర, పిండి దినుసులు తమకు తోచిన విధంగా పోగుచేసి ఆనాధ ఆశ్రమంలో ఇవ్వడానికి ముందుకు రావడం, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా తమ వంతు సహాయం చేసినందుకు హర్షనీయమని, అభిందనీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెఎలిపారు. ఈ నిత్య అవసర వస్తువులను శ్రీ వీరబ్రహ్మేంద్ర అనాధవృద్ధుల ఆశ్రమం, నీయే ఆర్ఫనైజేషన్ కరీంనగర్, మానేజర్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలుపొందిన కమలాకర్‌కు సన్మానం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో కరీంనగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన గంగుల కమలాకర్‌ను బుధవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృధ్విరాజ్, గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల మధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సత్కరించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



# కరీంనగర్ వార్త

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

**- అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు**
**- మాజీ మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, వర్గానికో చెందిన వారు కాదని, ఆయన యావత్ భారతానికే అస్తి అని కొనియాడారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఆయనను ఏ కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయారదన్నారు. కరీంనగర్‌లో బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తాను అనుభవించిన సామాజిక వివక్ష, తన వారు ఎదుర్కొవద్దని తపనపడ్డ మహానీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. సామాజిక అసమానత నిర్మూలనకోసం తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్, భారతదేశపు ఆస్తిత్వపు ప్రతీకగా పేర్కొన్నారు. స్వర్గీయ అంబేద్కర్ ఆశయాలు, విలువలను అనుసరిస్తూ, దళిత బహుజన పేదవర్గాల అభ్యున్నతికి పాటుపడడమే ఆ మహానుభావునికి మనమిచ్చే అసలైన నివాళి అన్నారు. దళితుల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకం ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయన్నారు.

# అల్ఫోర్స్‌లో రసవత్తరంగా క్రీడా పోటీలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, కార్యదర్శి జిల్లా ఎస్‌జిఎఫ్, హనుమంత్, రూప, తదితర ప్రతినిధులతో కలిసి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసినటువంటి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ పోటీలకు, ఎంపిక ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హ్యాండ్ బాల్ పోటీలకు చాలా మంది ఆసక్తి ప్రదర్శిస్తారని, ఏకగ్రాతను పెంపొందిస్తుందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా హాండ్‌బాల్ క్రీడకు చాలా గుర్తింపు ఉన్నదని, వివిధ దశల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి నగదు పారితోషకాలతో పాటు ఉద్యోగాలను ఇస్తున్నారని చెప్పారు. ఎంపిక పోటీలలో భాగంగా సుమారు 30 పాఠశాలల నుండి ఔత్సాహికులు పాల్గొన్నారని, అండర్ 14, 17 బాలబాలికలకు వివిధ దశల్లో పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. పోటీలకు అన్ని వసతులు కల్పించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డికి ఎస్‌జిఎఫ్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల ్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బ్లాక్ కాంగ్రెస్, బిజెపి, (జనతా దళ్ సెక్యూలర్) జెడిఎస్, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం హుజురాబాద్‌లో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎర్ర శ్రీధర్, బండ శ్రీనివాస్, వడ్లూరి వాసు, సొల్ల బాబు, జమ్మికుంటలో న్యాయవాది మొలుగూరి సదయ్య, ఇల్లందకుంటలో ఇంగిలె రామారావు, వీణవంక మండలంలో సాహెబుహుస్సేన్, మ్యాడగోని బుచ్చయ్యల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా గందె రాధిక, శ్రీధర్, బండ శ్రీనివాస్, వడ్లూరి వాసు, మొలుగూరి సదయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అన్ని వర్గాల ప్రజలు ముందుకు తీసుకెళ్లాలని, అంబేద్కర్ చేపట్టిన మార్గదర్శకాలలో భారతదేశం ఈరోజు ప్రపంచ దేశాల సరసన ముందు వరుసలో నిలిచిందని, ఆ మహానీయుడు బలహీన వర్గాల అనగారిన ప్రజల కోసం రాజ్యాంగంలో పొందుపర్చిన అంశాలను పాలకులు అక్షరాల అమలు చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశంలోని ఆర్థిక, సామాజిక, సాధికారిత కోసం, కుల వివక్ష, అంటరానితనం నిర్మూలన కోసం, బడుగుల బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేసారని వారు అన్నారు. భారత రాజ్యాంగ వ్యవస్థాపన కోసం ఎంతో పాటుపడ్డారని, ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాలను, ఆలోచన విధాలను స్ఫూర్తిగా తీసుకోవాలని నేతలు విజ్ఞప్తి చేసారు. 75 వసంతాలు గడిచిన ఇంక అనేక చోట్ల ఆశించిన ఫలితాలు రావడంలేదని, వారి సంక్షేమానికి పెద్దపీట వేయ్యాలని పాలక ప్రభుత్వాలకు వారు విజ్ఞప్తి చేసారు. పలు మండలాలలో, గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ఎస్సి సెల్ నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త వర్దినేని రవీందర్‌రావు, నరేష్, సారయ , బుర్రకుమార్, యండి ఖలీం, పొతిరెడ్డి మల్లయ్య, గుల్లి జఫానియా, యాట్ల అశోక్, రోమాల రాజ్‌కుమార్, మదుకర్‌రావు, పోడిశెట్టి వెంకట్రాజం, రోంటా బుచ్చయ , ఓదెలు, జనార్ధన్, రామచంద్రం, మారపెల్లి శ్రీనివాస్, రొంటాల బాబు, సంధ్యల వెంకన్న, ఎర్ర కుమార్‌లతో పాటు పలువురు దళితసంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఈటల ఎంపిగా ఎక్కడ పోటీ చేసిన మళ్లీ ఓడిస్తాం..

**-దళిత బాధితుల సంఘం**
**-రెండు చోట్ల ఓడించడం మా ఘనతే**
**-తిప్పారపు సంపత్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గంలో దళితులను అనిచివేసి, పైశాచిక ఆనందం పొందడాన్ని 17 దళిత కుటుంబాలపై అక్రమ పోలీస్ కేసులు పెటి ్టంచి, జైలుకు పంపించిన చరిత్ర ఈటల రాజేందర్‌కే దక్కిందని, నిన్న జరిగిన శాసనసభ ఎన్నికలలో ఇక్కడ హుజురాబాద్‌లో, అక్కడ గజ్వేల్‌లో రెండు చోట్ల ఆయనను చిత్తుచిత్తుగా ఓడించిన ఘనత ఈటల దళితబాధితుల సంఘానికే దక్కిందని ఆ సంఘం అధ్యక్షుడు తిప్పారపు సంపత్ బుధవారం హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

ఈటల రాజేందర్ అక్రమ ఆస్తులపై ఆయనను ప్రశ్నించినందుకు గత 10 సంవత్సరాల నుండి మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి పలు ఆరచకాలకు పాల్పడి, ఆయనకు ఉన్న పరపతితో 17 దళిత కుటుంబాలపై కేసులు పెట్టించారని సంపత్ అన్నారు. ఈటల రాజేందర్ ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు వ్యతిరేకంగా చాలా సంవత్సరాలుగా దళిత బాధితుల సంఘం ఎన్నో పొరాటాలు చేసిందని, ఆ పొరాటాల ఫలితమే నేడు ఆయన అనుభవిస్తున్న ఓటమి అన్నారు. రెండు చోట్ల ఈటల రాజేందర్‌ను ఓడించడంలో.. దళితులం విజయం సాధించామన్నారు. ఇప్పుడు దళితులపై ఎన్నో కుట్రలకు పాల్పడుతూ నన్ను చంపించడానికి బిజెపి నేతలతో ఎన్నో కుట్రలు పొందుతున్నాడని, ఈటల రాజేందర్‌చే నాకు ప్రాణహాణీ ఉందని తిప్పారపు సంపత్ ఈటలపై గాటుగా ఆరోపణలు చేసారు. ఈటల రాజేందర్ పదవులు లేకపోవడంతో ప్రశ్నించిన వారిని అడ్డుతొలగించడానికి పథకాలు రూపొందిస్తు న్నాడని, ఆయన10 సంవత్సరాలుగా సంపాదిం చిన అక్రమ ఆస్తులపై ఈడి, ఐటి, సిబిఐకి నాలుగు రోజుల్లో ఫిర్యాదు చేస్తున్నామని సంపత్ తెలిపారు. పార్లమెంట్ సభ్యుడిగా (ఎంపి) పోటీచేయడానికి పావులు కదుపుతున్నాడని, రాష్ట్రంలో నాలుమూలాల ఎక్కడ పోటీ చేసిన దళిత బాధితుల సంఘం ప్రజాస్వామ్యబద్దంగా ఈటలను ఓడించితీరుతామని, తిప్పారపు సంపత్ శపథం చేసారు. ఇప్పటికైనా ఎస్సి, బిసి, మైనార్టీలను గౌరవంగా చూడడం నేర్చుకోవాలని, చిల్లరగాళ్లుగా, అడ్కతీనేవాళ్లుగా, ఆయన చేతికింద బానిసలుగా చులకనగా చూడడం మానుకోవాలని సంపత్ హితవు పలికారు.

# రాజన్నకు మొక్కు తీర్చుకున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ ఘన విజయం సాధించడంతో బుధవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. వేములవాడను అభివృద్ధి పథంలో నడిపేందుకు నూతన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు స్వామి వారి ఆశీర్వాదాలు, శక్తిని ప్రసాదించాలని వేడుకు న్నారు. అనంతరం ఆలయం ముందు భాగంలో 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజా నాయకుడు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ పట్టణం తోపాటు నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. వేములవాడకు మంచి రోజులు వచ్చాయని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు గౌడ్, వస్తాది కృష్ణ గౌడ్, దాడి మల్లేవం, అడగట్ల అనిత, ముప్పిడి శ్రీధర్, సాబీర్, బీమ్ రాజ్ కనకరాజ్, ముంజ ఉమేందర్, మూల కిషోర్, దూలం భూమేష్ గౌడ్, తాటికొండ పవన్, బొందుల మహేష్, గుర్రం తిరుపతి, సిరిగిర శ్రీకాంత్, గడ్డం రేణుక, తౌటు సాయి, తిరుపతి తదితరులున్నారు.

# హుజూరాబాద్ వార్త



## హైనా దాడిలో పాడి లేగదూడ మృత్యువాత

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామస్థుడు కాశబోయిన పెద్ద రమేష్ అను రైతుకు చెందిన వ్యవసాయ పాడి లేగదూడ బుధవారం రోజున హైనా దాడిలో మృత్యువాత పడి చనిపోయినట్లు ప్రభాతవార్తకు తెలిపాడు. రైతు మాట్లాడుతూ ఎప్పటిలాగే మంగళవారం రోజున సాయంత్రం సమయంలో కూడా పశువుల పాకలో లేగదూడను ఉంచి ఇంటికి వచ్చానని, బుధవారం రోజున తెల్లవారు జామున వెళ్ళి చూసే సరికి హైనా దాడిలో లేగదూడ చనిపోయి ఉన్నట్లు, శరీరంలోని కొన్ని బాగాలను మాత్రమే చంపి తినడం వలన హైనా దాడికి గురైనట్లు భావించానని రైతు విలపిస్తున్నాడు. వెంటనే అటవీశాఖ అధికారులకు, పశు వైద్యాధికారులకు సమాచారం అందించినట్లు రైతు తెలిపాడు. కాగా రైతులు వ్యవసాయ పొలాల వద్ద పశువులను ఉంచాల్సి వచ్చినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తాం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలందరికి అందేలా చూస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు నాయకత్వంలో కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రభుత్వ మెనిఫెస్టోలో చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీలను అమలు పరచడానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే కోరుట్ల నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, మైనార్టీ నాయకులు అబ్దుల్ హాఫీజ్, నాయకులు అందె మారుతి, కంబ సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని అంబే ద్కర్ విగ్రహానికి నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించిన, రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమానంగా ఫలాలు అందేలా చూసిన మహానీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని వారు కొనియాడారు. కార్యక్రమంలో కుమ్మరి శ్రీనివాస్, నీలం శేఖర్, సంతోష్, బాబు, రవి, రాము, అనిల్, భగవాన్ తదితరులున్నారు.

# సర్కారు, యాజమాన్య తొత్తు సంఘాలకు బుద్ధి చెప్పండి

**- ఈసారి గుర్తింపు ఎన్నికల్లో ఎఐటియుసినే గెలిపించండి**

**- ఆర్జీ I ఎస్అండ్‌పిసి గేట్ మీటింగ్‌లో ఎఐటియుసి నాయకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో 7వ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో సర్కారు, యాజమాన్యంకు తొత్తుగా ఉన్న సంఘాలకు బుద్ధి చెప్పాలని, ఎఐటియుసిని గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు కోరారు. బుధవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఎస్అండ్‌పిసిలో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణి కంపెనీ రక్షణ, ఆస్తుల పరిరక్షణకై విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ, సమస్యల పరిస్కారానికి, ప్రమోషన్‌లలో ఇంక్రిమెంట్‌ల నష్టం జరగకుండా ఎఐటియుసి కృషి చేస్తుందని వారు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో కార్యాలయాలు, కార్య కర్తలు కలిగి నటు వంటి, కార్మికుల కోసం అంకిత భావంతో పని చేస్తున్న ఎఐటి యుసిని డిసెంబర్ 27న జరిగే ఎన్నికల్లో ఎన్నుకుంటేనే సంస్థ మనుగడ, హక్కుల సాధన సాధ్యమవుతుందని వారు అన్నారు. ఎఐట 'యుసిని చుక్క (నక్షత్రం) గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎస్అండ్‌పిసి ఉద్యోగులను వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డి వెంకటస్వామి, వేణుగోపాల్, ఎం.రాజశేఖర్, రెడ్డబోయిన లక్ష్మిపతి, రసూల్, కర్రె రవి, వి.తిరుపతి, పెరుమాండ్ల రమేష్ గౌడ్ తదితరులున్నారు

# సింగరేణి కార్మికుల సొంతిల్లు అమలు కోసం సిఐటియుని గెలిపించండి

**- సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల సొంతిల్లు అమలు కోసం ఈసారి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్‌ను గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై యూనియన్ ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి కార్మికుల సమస్యలపై నికరంగా పోరాడుతున్న సంఘం ఐసిఐటియు అని, కార్మికుల సొంతిల్లు అమలయ్యేంత వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న యూనియన్ పోరాటాలకు ఆకర్షితులయ్యే విజయ్‌కుమార్, తిప్పారపు శ్రీనివాస్‌తోపాటు మరో 20 మంది కార్మికులు యూనియన్‌లో జాయిన్ ఆ య్యారని ఈ సంద ర్భంగా వా రికి కండువాలు కప్పి ఆహ్వానిస్తూ అన్నారు. ఉద యించే సూర్యని గుర్తుపై ఓటు వేసి యూనియన్‌ను ఈ సారి ఎన్నికల్లో గెలిపించాలనికోరారు. కార్యక్రమంలో నాయకులు మెండే శ్రీనివాస్, జెల్ల గజేంద్ర,



ఆసరి మహేష్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, కారం సత్తయ్య, పి.శ్రీనివాస రావు, వంగల రాములు, దాసరి సురేష్, నంది నారాయణ, బీమా నాయక్, జనార్ధన్, కృష్ణారెడ్డి, రాయమల్లు తదితరు లున్నారు.

# కొట్లాడే కార్మిక సంఘం ఎఐటియుని గెలిపించండి

**- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల హక్కుల కోసం కొట్లాడే కార్మిక సంఘం ఎఐటియుసిని గెలిపించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. బుధవారం సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి మైన్, ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌లలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. వికెపికి సంబం ధించిన కార్మికులు కిషన్, ఎండి.అన్సారీ, అరుణ్, సుధాకర్, వెంకటేష్, 20 మంది కార్మికులు ఎఐటి యుసిలో చేరగా, వారికి రాజ్‌కుమార్ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిబిజికెఎస్ గెలిచిన తరువాత సింగరేణిలో ఒక్క కొత్త మైన్ రాకపోగా, చాలా అండర్ గ్రౌండ్ మైన్స్ మూసివేయడం జరిగిందని అన్నారు. సింగరేణిలో కొత్త మైన్స్ రావాల్సిన ఆవశ్యకత గురించి వివరిస్తూ, కార్మికులకు సొంతింటి పథకం కింద 2గుంటల భూమి, 20లక్షల వడ్డీ లేని రుణం, పెర్క్స్‌పై ఇన్‌కంట్యాక్స్ రిఫండ్, మెరుగైన వైద్యం, కార్మికులకు అనుకూలమైన రిఫరల్ పద్ధతిని తీసుకు వస్తామని, ప్రమోషన్స్, ఇన్సెంటీవ్ స్కీంలలో మార్పులు చేయిస్తామని, ఎఐటియుసిని కార్మికులు ఆదరించాలనికోరారు. సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజరత్నం, జిగురు రవీందర్, బి.అన్నారావు, బి.తిరుపతి, ఎన్.వెంకటేవ్వర్లు, ఎం.మహేందర్, బి.సంపత్, ఎ.రవికుమార్, బి.రాజు, ఇ.రాజయ్య, పి.సంపత్, టి.రాజసాగర్, కిషోర్, పోషన్న, కనకయ్య, కుమారస్వామి, మహేందర్, క్రిష్ణరామ్ కుమార్, మహ్మద్ అలీ, విజయ్, అంజి, అశోక్, రోహిత్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, కొమురయ్య తదితరులున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సైబర్ నైరాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ మహేందర్, సైబర్ క్రైమ్ రామగుండం సిఐ రహీం పాషాలు అన్నారు. గోదావరిఖని రమేష్ నగర్‌లోని కస్తూరి బా స్కూల్‌లో సైబర్ జాగురూకత దివాస్ సందర్భంగా సైబర్ నేరాలపై బుధవారం వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అసలు సైబర్ నేరాలు అంటే ఏమిటి, సైబర్ నేరాల రకాలు, సైబర్ నేరాల భారీ పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. సైబర్ నేరాల పట్ల మనమంతా అవగాహన కలిగి ఉండే వాటి భారీన పడకుండా జాగ్రత్తలు పాటించవచ్చని అన్నారు. అలాగే ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అంతేగాకుండా సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా, వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ మహేందర్, సైబర్ క్రైమ్ సిఐ రహీం పాషా, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ సమ్మయ్య, కానిస్టేబుల్ నరేష్, ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త

# మనోచైతన్యలో దివ్యాంగుల దినోత్సవ ముగింపు కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.




ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ ముగింపు కార్యక్రమాన్ని గోదావరిఖనిలోని మనో చైతన్య వికలాంగుల వృత్తి శిక్షణ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులైన పిల్లలతో గడపటం ఎంతో ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం దివ్యాంగులైన పిల్లలలోఉత్సాహాన్ని నింపడానికి, ప్రతిభ పాటవాలు మెరుగు పరిచేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం మనోచైత్యనలోని పరిసరాలను జిఎం పరిశీలించారు. వికలాంగులు తయారు చేస్తున్న ఫైల్స్, నోట్‌బుక్స్, కవర్స్, ఫోల్డర్ ఫైల్స్, స్వీట్ బాక్స్‌లు, ల్యామినేటెడ్ కవర్స్ తయారీ విధానాన్ని పరిశీలించారు. వారి నైపుణ్యాతో చక్కగా తయారు చేస్తున్నారని అభినందించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మనో చైతన్య నిర్వహకులు డి.కృష్ణ కుమార్, ఎజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, రిటైర్డు ఎంఇఓ రాజయ్య, నందయ్య, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, మనో చైతన్య విద్యార్థులు, శిక్షకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానమని రామగుండం ఎమ్మెల్యే



మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కొనియాడారు. బుధవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎల్లాహోటల్ వద్ద అంబేద్కర్ చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రదాత, దేశ పాలనా మార్గదర్శకాల విధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమానమని అన్నారు. అంటరానితనంపై ఎక్కు పెట్టిన ఆయుధం సమసమాజ నిర్మాణం కోసం రాజ్యాంగం అనే ఆయుధాన్ని తయారుచేసారని పేర్కొన్నారు. ఆ మహనీయుని అడుగు జాడల్లో నడుస్తూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిషలు కృషి చేస్తామని తెలిపారు.

# కొత్త సర్కార్ పై ఆశలు..!

**-రెండున్నర ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు**
**-కార్డులు లేక అర్హులకు అందనీ రేషన్**
**-గత ప్రభుత్వంలో పొందనీ సంక్షేమ పథకాలు**
**-ఈ ప్రభుత్వం పై పెట్టుకున్న ఆశలు**

కోనరావుపేట, ప్రభాతవార్త:



ఆహార భద్రత కార్డులు లేక అర్హులైనా వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని గత ప్రభుత్వం చెప్పినప్పటికి, రెండున్నర ఏళ్లుగా కొత్త కార్డుల జారీ చేయకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం నుంచి పొందే పలు సంక్షేమ పథకాలు పొందలేక పోయాచరు. కాగా కొత్త సర్కారు రావడంతో అర్హులైనా వారందరు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ ప్రభుత్వంలోనైనా కొత్త కార్డులు జారీ చేస్తుందనే గంపెడు ఆశతో ఉన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన గంగుల కమాలకర్ పౌర సరఫరాల శాఖ ఉన్నప్పటికి కొత్త కార్డులు జారీ చేయలేదని అర్హులైనా వారు వాపోయారు. 2021లో మాత్రం నూతన కార్డులు జారీ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నూతన కార్డుల జారీ చేయలేదు. నూతన కార్డుల పొందెందుకు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ పదుల సంఖలో నిత్యం ప్రదిక్షిణలు చేస్తున్నారు. ప్రతీ యేటా గత ప్రభుత్వం కార్డులు అందజేస్తామని హామీలు ఇస్తామని చెప్పినప్పటికి, ఆచరణలో మాత్రం సాధ్యం కాలేదు. ఈ పాస్ వైబ్ సైట్ ద్వారా రేషన్ కార్డుల దరఖాస్తు చేసుకోవడం, తద్వార ఉన్న కార్డుల్లో మార్పులు,చేర్పులు కోసం చాలా మంది దరఖాస్తు చేసుకు న్నారు. వీటిని క్షేత్రస్థాయిలో తహసీల్దార్‌లు పరిశీలించి, జిల్లా పౌరసరఫరాల శాఖదారికి లాగిన్ పంపించారు. వాటిని పరిశీలించిన అధికారులు మంజూరుకు సిద్ధమయ్యారు. కానీ రెండున్నరేళ్ల నుంచి లాగిన్ ఓపేన్ కాకపోవడంతో కార్డులు మంజూరు కావడం లేదు. ఉమ్మడి కుటుంబం నుంచి వేరు పడిన వాళ్లకు కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా ఇది వరకే ఉన్న కార్డులోంచి వారి పేరును తొలగించాలి. చాలా మంది కొత్త కార్డుల కోసం ఉమ్మడి కుటుంబం కార్డుల నుంచి పేర్లను తొలగించుకుని నూతన కార్డులకు దరఖాస్తులు చేసుకున్నారు. కార్డులు మాత్రం మంజూరు కావడం లేదు. దీంతో వీరి పరిస్థితి గందరగోళంగా తయారైంది. వీరికి తోడు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి వచ్చిన వాళ్ల కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా, వారికి కూడా మంజూరు కావడం లేదు. 2018 డిసెంబర్ ఎన్నికలు జరిగే వరకు రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను గత ప్రభుత్వం నిరంతరంగా సాగించింది. తర్వాత 2021 జులైలో హుజురాబాద్ ఎన్నికల ముందు రాష్ట్ర వ్యాప్తంగా మూడున్నర ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నూతన రేషన్‌కార్డుల దరఖాస్తులకు మోక్షం కలిగించింది. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి రేషన్ కార్డులు జారీ చేయడం లేదు. ఇప్పటికే కోనరావుపేట మండల తహసీల్ కార్యాలయంలో వేల సంఖ్యలో పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయి. రేషన్ కార్డులు లేక ఆరోగ్య సేవలు సైతం పొందలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ప్రజావాణిలో కూడా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నట్లు ఆధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నూతన ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్నందున ప్రభుత్వమైనా తమ సమస్యలను పరిష్కరించి,నూతన రేషన్‌కార్డులు ఇప్పించాలని కోరుతున్నారు.

## బి.ఆర్.అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు

రామడుగు ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ వర్దంతిని సందర్భంగా మండల కేంద్రంలో ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. కాగా గోపాల్‌రావుపేట గ్రామంలో సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్‌రాంరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి వీర్ల నర్సింగరావు, రామడుగు వార్డుమెంబర్లు మామిడి లత, ఎంపిఒ రాజశేఖర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, నాయకులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కురుమ యువసేన కార్యవర్గం ఎన్నిక

రామడుగు ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కురుమ యువసేనా వేల్ఫేర్ ఆసోసియేషన్ సభ్యులు నూతన కార్యవర్గమును సంఘ భవనంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అద్యక్షులుగా కడారి రాజు, ఉపాధ్యాక్షులుగా ఈరల్ల కుమార్, ప్రధాన కార్యదర్శిగా మొగిలిశంకర్, కోశాధికారిగా కడారి శ్రీనివాస్, కార్యదర్శులుగా మొగిలి సంపత్, ముత్త శ్రీనివాస్, ఈరల్ల అనిల్, గుమ్ముల సాగర్, సలహదారుడిగా భూమల్ల రాయుడు ఎన్నికయ్యారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ వార్డు మెంబర్ ఒగ్గరి రాజు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అద్యక్షులు కడారి వీరయ్య, కుల సభ్యులు పాల్గోన్నారు.



## కనుల పండువగా "ఆరట్టు" ఉత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

అయ్యప్ప మండల దీక్షలో భాగంగా శబరిమలలో నిర్వహించే "ఆరట్టు" ఉత్సవాన్ని పట్టణంలోని శ్రీఅయ్యప్ప, జ్ఞానసరస్వతీ మాతాలయం ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు గణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులను స్థానిక మహదేవ స్వామి దేవాలయానికి తీసుకువచ్చి కోనేరులో చక్రస్నానాలు నిర్వహిచి, ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేశారు. అనంతరం స్వామివారిని రథంపై అలంకరించి పట్టణంలోని వీధుల గుండా అయ్యప్ప ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులు చేపట్టిన పేటతుల్లి ఆకట్టుకుంది. ఉత్సవదాతలుగా యాదగిరి వరప్రసాద్‌రావు-ఉమారాణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వినయ్‌శర్మ, గురుస్వాములు గ ంద్ర రాజేందర్‌రావు, సాయిరాం గోపాల్, తోట రాజు, కనపర్తి శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, శ్రీపతి రమేష్, దగ్గుల నర్సయ్య, గ్యాదె సాయి, ఆడెపు శంకర్, అజయ్, శ్రీధర్‌లతో పాటూ పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.





# చొప్పదండి వార్త



## బాలికల గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిపి

**- బోజన, వసతుల నిర్వహణపై సంతృప్తి**

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల కళాశాలను ఎంపిపి చిలుక రవీందర్ ఎంపిడిఒ స్వరూప ఆకస్మికంగా తనికి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం వారు గురుకుల కళాశాలను ఆకస్మికంగా సందర్శించి స్థానిక పరిసరాలను కూరగాయల నిర్వహణను బోజన సదుపాయాలను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. బోజనాలు రుచిగా ఉంటున్నాయా విద్యబోధన బాగా ఉంటుందా అని విద్యార్థులను అడిగి సమాదానాలను తెల్సుకున్నారు. ఈ సందర్భంగా బోజనం చేసి రుచులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలు నిర్వహణ బోజన సదుపాయాలు రుచులు సజావుగా ఉన్నాయని కొనియాడారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వాతవరణంలో మార్పులు సంబవించాయని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి, వైస్‌ప్రిన్సిపాల్ అలివేలు, దీప్తి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గోన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్దంతి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్‌లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆయన రాజ్యాంగం వల్లె మనందరికి స్వేచ్ఛయూత వాతవారణం నెలకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, దండె జమున క్రిష్ణ, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, లెజెండ్ యూత్ అద్యక్షులు కొంకటి సందీప్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గొలిపెల్లి మోహన్, కల్లెపల్లి కనకయ్య, కడారి రాజలింగం, కడారి శంకర్, కడారి గంగరాజు, సదానందం, సంబోజి సునిల్, రమేష్, అనిల్, కళ్యాణ్, పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**-భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం -కాంగ్రెస్ నాయకులు**

**నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తక్కలపల్లి రవీందర్ రావు, వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిన్న రాష్ట్రాల ప్రధాత అని రచించిన రాజ్యాంగం వారి ఆశ మేరకే సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఎంతో విజ్ఞత కలిగిన కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగతి భవన్‌ను అంబేద్కర్ భవన్‌గా నామకరణం చేసి అంబేద్కర్‌కి నివాళి అందజేశారని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ఓర్సు అంజలి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మసూద్ బేగ్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, గాజుల రమేష్, వేముల సాంబయ్య గౌడ్, మోటం రవి, గొర్రె నవీన్, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కంచు రవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలోనూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళ్లర్పించారు.

### ఖానాపురంలో...

కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మో హన్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధు సూధన్‌రావు, కిసాన సెల్ అధ్యక్షులు చెడిపాక ఉపేందర్, రజనీకాంత్, బీసీ సెల్ అధ్యక్షుడు వల్లె శ్రీనివాస్‌యాదవ్, బుధరావుపేట ఎంపిటిసి 1 బిక్కి లింగమ్మ మురళి, మంగళ వారిపేట ఎంపిటిసి మూడుపుల సింగ్ నాయక్, ధర్మరావుపేట ఎంపిటిసి విజయకర్ రావు, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు, యువజన నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### నల్లబెల్లిలో...

ప్రపంచ మేదావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా. సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం మండలంలోని వివిధ సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి ఆయా పార్టీలు దళిత సంఘాలతో పాటు వివిధ సంఘాల నాయకులు, కార్యర్తలు, పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు దేశ పౌరులు సంక్షేమ ఫలాలను అందుకుంటున్నారంటే కుల మత వర్గ విభేదాలు లేకుండా రాజ్యాంగం రాయడం వల్లనే జరుగుతుందని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అగ్రవర్ణాలలోని నిరుపేదలకు సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు అందుతున్నాయంటే ఆ మహానుభావుడు అయినా అంబేద్కర్ ఆలోచన విధానం రాజ్యాంగ నిర్మాణంతోనే జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాలు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో....

భారతరాజ్యాంగ నిర్మాత స్వర్గీయ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మండలంలో బుదవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేట రాజీవ్‌నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలవాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు బారపాక నవీన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట సాంబయ్య, జంగిలి రాజు, జంగిలి కిరణ్, మందుల సాగర్, ఆకులపల్లి సుదర్శన్, జంగిలి సతీష్, సారంగం, భాస్కర్ తదితరులు ఉన్నారు.

### ఉప్పరపల్లిలో....

అలాగే మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి సంగెం శంకర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బూత్ అద్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, గుగులోతు సుమన్, రెడ్డబోయిన ధర్మ, రమేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొమ్మెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో....

రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాణంలో ఆయన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు, కుసుమ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## దొంతికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**దుగ్గొండి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డికి మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుదవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకుండా ఇండిపెండెంట్‌గా నిలవడి గెలిచి అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎన్నిక ఆశలు చూపించినా లొంగకుండా తాను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీని కాపాడిన గొప్ప నాయకులు దొంతి మాధవరెడ్డి అన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎదిగి మచ్చలేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పూర్తి అవగాహన పట్టు ఉన్న నాయకుడు దొంఇ మాధవరెడ్డికి మంత్రి వర్గంలో చోటుకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, బూర్గు రవీందర్, వేముల ఇంద్రదేవ్, నర్సింగరావు, మట్ల రాజు, రాజమల్లు, గంజి నగేష్, సాంబయ్య, కొలగాని రవి, దంజునాయక్, నర్సింహారెడ్డి, రవి, రాజు, గిన్నె స్వామి, కొలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్‌నాయక్‌తండాలో బాల్యవివాహం అడ్డగింత

**చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



బాల్యవివాహాన్ని అధికారులు అడ్డుకున్న సంఘటన మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో బుదవారం నెలకొంది. వారి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన 15 సంవత్సరాల వయసు కలిగిన ఓ బాలిక వివాహం జరిపించేందుకు సిద్దమయ్యారు. అప్పటికే విషయం తెలుసుకున్న చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్, పంచాయతీ కార్యదర్శి గొడిశాల వికాస్, అంగన్‌వాడీ టీచర్ గుగులోతు కుంద, జ్యోతి, సిబ్బంది తండాకు చేరుకున్నారు. వివాహాన్ని ఆపేసి బాలిక తల్లిదండ్రులకు, తండా పెద్దలకు, వారు కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలికలకు వివాహం చేయడం చట్టరిత్య నేరమన్నారు. ఇందుకు ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని సహకరించిన వారిపై చట్టరిత్య చర్యలు ఉంటాయన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## నష్టపోయిన రైతంగానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

**నల్లబెల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో వివిధ రకాల పంటలు దెబ్బతినడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారని రైతులకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి రైతులకు భరోసా కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు వైనాల కార్తిక్ పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో దెబ్బతిన్న వరి, మిర్చి పత్తి పంటలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులతో నష్టాన్ని అంచనా వేసి అన్నదాతలకు పరిహారాన్ని అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా తుఫానువల్ల ఎవరికి ప్రాణ నష్టం జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండేవిధంగా ప్రభుత్వం సూచనలు చేయడంతో పాటు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. వీరివెంట నాయకులు గుండెకారి రాజు, చందర్, అల్లారపు రాజు, వైనాల శంకర్, బండ్ల వేణు, ఇటుకల లితిష్, లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో దొంతికి మంత్రి పదవి ఇవ్వాలి

**నల్లబెల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న రోజుల్లో సైతం పార్టీని భలోపేతం చేయడంతో పాటు వివిధ రకాల కష్టనష్టాలకు ఓర్చి ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా ఉన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి నూతన ప్రభుత్వంలోని మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్ కోరారు. ఈ సందర్భంగా బుదవారం ఆయన మాట్లాడుతూ నియంతృత్వ పాలన నుండి ప్రజలు విముక్తి చెందడానికి అఖండ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు కృషి చేశారని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి నూతనంగా చేపట్టబోయే మంత్రి వర్గంలో తప్పనిసరిగా చోటు కల్పించి నర్సంపేటతో పాటు వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేవిధంగా ప్రోత్సహించాలని ఆయన కోరారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఒంటి చేతితో వివిధ నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించిన ఘనత దొంతి మాధవరెడ్డికే దక్కుతుందని ఇది గమణించి కాంగ్రెస్ పార్టీ అదిష్టానం మంత్రి పదవిని అందించాలని ఆయన కోరారు.

## రాజకీయాలకు అతీతంగా పనిచేస్తాం

**ఖానాపురం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండలంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓటేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలను అందరికి అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మండలంలో అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండేలాగా ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, వెంకటప్రసాద్, బొబ్బపతి, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సత్తన్న విజయంలో కార్యకర్తల కృషి గొప్పది..

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావు గెలుపులో మండల కార్యకర్తల కృషి గొప్పదని మొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్ అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అత్యధిక భారీ మెజార్టీతో గెలవడంతో ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఆర్ఎస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత తేటతెల్లం అయిందన్నారు.

# ఆకాల వర్షానికి అపారపంట నష్టం

నెల్లికుదురు,డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు పండించి తీర పంటచేతికందే ముందు ఆకాల వర్షంతోపాటు, ఉధృతమైన పెనుగాడ్పులు రావడంతో రైతుల దాన్యం రాశులు కొనుగోలు కేంద్రాల్లో పోసుకొగా నీటిలో తడిసాయి.అదే విదంగా రైతుల వరిచేన్లు పంటచేను ల్లోనే కిందపడి పోయా యి, మిర్చి వంటలు నెలకొరిగాయి, పత్తి పంటలు దెబ్బతిన్నట్లు రైతులు ఆందోళనతో ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ప్రభుత్వం స్పం దించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతు న్నారు.



**నర్సింహులపేట :**

గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురిసిన అకాల వర్షంనకు మండలంలోని వివిధ గ్రామాల రైతులు వరి,వాణిజ్య పంటలు నీటిలో మునిగి పోగా,వరిదాన్యం కొను గోలు కేంద్రాల్లో రాశులుగా పోసిన వరిరాశులు తడిసిముద్దా యాయ్యి.రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. కాగ మండల కేంద్రానికి చెందిన కౌలురైతు దూరు యాకయ్యకు చెందిన రెండు ఎకరాల వరిపంట నీటమునిగి సుమారు లక్షరూపాల మేరకు నష్టం జరిగినట్లు వాపోయ్యాడు.

**ఇనుగుర్తిలో......**

ఇనుగుర్తి : మండలంలోని పలు గ్రామాల్లో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో మిర్చి,వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు.వరి పంటతోపాటు మిర్చి పంటలకు లక్షలు ఖర్చుపెట్టి చేతికందిన పంటలు నీటిపాలు కావడంతో రైతులు గుండ్ల వెంకన్న,గుండ్ల సుధాకర్, గుగులోతు రమేష్లు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

తొర్రూరు,డిసెంబర్ 06,ప్రభాతవార్త




డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,సమ సమ సమాజ స్థాపన కోసం బహుజనులంతా ఉద్యమించాలని సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక డివిజన్ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం కుల నిర్మూలన సమసభాజ స్థాపన కోసం తన కుటుంబాన ఇన సైతం పట్టించుకోకుండా నిరంతరం దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తన జీవితమంతా పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కోనియాడారు.మహనీయుల జయంతి వర్ధంతిల రోజు మాత్రమే స్మరించుకొని వదిలేయడమే కాకుండా వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొల్లం అశోక్,మర్క సాంబయ్య,జమ్ముల శ్రీనివాస్,దొనక దర్గయ్య,తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

రాయపర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వాదులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అవార్డు గ్రహిత ఐత మల్లేష్, బూర్గు నవీన్, గారే సందీప్, వేల్పుల వెంకట సాయిలు, ఐత లక్ష్మణ్, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

పెద్దవంగర,డిసెంబర్6,ప్రభాతవార్త



బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. బుధవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని అన్నారు. పేద ప్రజల ఆశాజ్యోతి అంబేద్కర్ అడుగుజాడల్లో నడువాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ మహిళ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, బిఎస్పి మండల పార్టీ అధ్యక్షుడు రాంపాక కిరణ్, ఎస్టిసెల్ అధ్యక్షుడు సీతారాంనాయక్, శ్రీనివాస్, సంపత్, వినోద్, వేణు, పవన్, సాయి, చంటి, కమలాకర్, దామోదరరెడ్డి, యాకయ్య,య సురేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 6 ప్రభాతవార్త :



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణ పునాది రాయి అని, దేశంలో సామాజిక ఆర్థిక అసమానతలను నిర్మించడంలో అంబేద్కర్ ఎనలేని కృషిచేశారని, సమాజంలో నెలకొన్న అనేక రుగ్మతలను రూపుమాపుటకు రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులను బడుగు బలహీన వర్గాలు నేడు అనుభవిస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కర్ణాకర్‌రావు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ పుల్లారమేష్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శేషు, డాక్టర్ చారి, డాక్టర్‌స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేయాలి

నర్సింహులపేట,డిసెంబర్ 6, ప్రభాతవార్త



అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని తహశీల్దార్ వివేక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని ఎంపిడిఓ కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భారతి,ఎంపిఓ సోంమ్లా నాయక్,జల్లా సహయ కార్యదర్శి మందుల యాకు,మాలమహానాడు రాష్ట్ర నాయకులు గుండాల బిక్షం,యాకయ్య,నరేష్,నాగరాజు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ఇనుగుర్తి,డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని అంబేద్కర్ యువజనసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాగ అంబేద్కర్ విగ్రహానికి తమ్మడపల్లి కుమార్,కొట్టం మహేందర్ రెడ్డి,చిన్నాల కట్టయ్య పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.మండలంలోని చిన్ననాగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు చెడుపాక వెంకన్న పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయపాల్‌రెడ్డి,కాంగ్రేస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు బైరు అశోక్‌గౌడ్,ఉప సర్పంచ్ మద్దెల సుధాకర్,వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్, జ్యోతికోమారెడ్డి,చెడుపాక యాకుబ్,ఉడుత కొమురమల్లు,నాయిని కోంరయ్య,వేణు,యాదగిరి,రాజయ్య,శ్రీను,జంపన్న,శ్రీనివాస్,చంద్రమౌళి, దాసరి అశోక్,నరేష్,రాజేష్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ కాంగ్రెస్‌లో చేరిన అలీ!

**పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్ని**

పరకాల, డిసెంబర్ 6, ప్రభాతవార్త

పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అలీ మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లోకి చేరిన అలీ సొంత గూటికి చేరుకున్నాడని పేర్కొన్నారు. తన చేరికకు సహకరించిన హన్మకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనతో కలిసి ఉన్నవారంతా తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వివరించారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మల్హర్‌రావు, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల, కొయ్యూర్ ప్రధాన కూడలిలలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా బిసీ, ఎస్సీ నాయకులు మాట్లాడారు. దేశ ప్రజలకు కుల, మత, ధనిక, పేద అనే తేడా లేకుండా అందరికీ ఓటు హక్కు కల్పించారని వారు కొనియాడారు. తాడిచర్ల, కొయ్యూరు కేంద్రాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు.

# మ్యానిఫెస్టోలో చెప్పినవన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త

కా ంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో చెప్పిన పథకాలు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అదేవిధంగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు అందించాలని జడ్పీచైర్మన్ పుట్ట మదు అన్నారు. బుధవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరుగ్యారెంటీ పథకాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. తాను మంథని నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల కోసం ఎంతో పాటు పడ్డానని ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నానని అన్నారు. ఒక బిసి బిడ్డపైన ఎన్నొ తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పు ద్రోవ పట్టించారని తనపైన చేసిన ఆరోపణలను అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.900కోట్లు ఉన్నాయని ఇసుక దందాలు చేస్తున్నాని చెప్పిన కాంగ్రెస్ నాయకులు వాటిని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నిరూపించాలన్నారు. తాను ఓటమి పాలైన నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. కార్యకర్తలు అధైర్య పడవద్దని ఏలాంటి ఆపద వచ్చిన తన ఇంటికి రావచ్చునని ఆయన అన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో పాటు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## 21వ రోజు సుఖీభవ అన్నదాత సుఖీభవ

నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణం చందు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆద్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవం ఏర్పాటులో 21వ రోజు కొనసాగుతుండగా దాతలుగా కీర్తిశేషులు మాదారపు రాజేశ్వర్ జ్ఞాపకార్థం భార్య కుమారులు రాజమణి రవి స్వాతి,రవిచంద్ర,వైశ్విక, కృష్ణ, ఆడెపు కుమారస్వామి శశిరేఖ, పెరుమండ్ల కుమార్ రెడ్డి,బానోతు రవి అనూషలు చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామికి నైవేద్యం అభిషేకాలు జరుపగా మాలధార స్వాములకు అన్నదానం నిర్వహించగా చైర్మన్ మాట్లాడుతూ శుక్రవారం పల్లి వేట గొప్ప దాతగా గోగుల రాణా ప్రతాపరెడ్డి కుటుంబ,బంధుమిత్రుల సమూహంతో చేయుచున్న వారికి స్వాగతం పలుకుతూ ఆలయం నుండి ఉదయం అతి గొప్ప ఊరేగింపుగా బయలుదేరి నగర పంచాయతీ ఆవరణలో అడవి ప్రాంతంలో స్వామివారు వేట జరుపగా మాలధార స్వాములు భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి నైవేద్యం స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా, దొడ్డ వేణు గుప్తా, మల్యాల రాజు గుప్తా, కళ్యాణ రాముడు, మర్రి యాదగిరి, బాలయ్య, అర్చకులు కమిటీ సభ్యులు గురస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సత్తన్న విజయంలో కార్యకర్తల కృషి గొప్పది..

**-పట్టణ అధ్యక్షులు క్యాతరాజు రమేష్**

మొగుళ్లపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావు గెలుపులో మండల కార్యకర్తల కృషి గొప్పదని మొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్ అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అత్యధిక భారీ మెజార్టీతో గెలవడంతో ఆయనకు అభినందనలు తెలియజేశారు. గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వ చీఫ్ విప్‌గా బాధ్యతలు చేపట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత తేటతెల్లం అయిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉందని, అందుకే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ఓడించి సాగనంపారని అన్నారు. మండలంలో గండ్ర సత్యనారాయణ రావును 4,628ఓట్ల మెజార్టీతో గెలిపించడంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల పటుట్టల గొప్పదని అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మండలంలో అభివృద్ధి జరుగుతుందని, ఇచ్చిన హామీలను ఖచ్చితంగా ఆయన నెరవేరుస్తారని అన్నారు.

## ముసురు వానలతో పంటలకు తీవ్ర నష్టం

చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వానలతో వివిధ రకాల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ప్రస్తుతం వరికోతలు మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీనికి తోడు మిరప తోటలు ఏపుగా ఎదిగాయి. ఈ క్రమంలో గత మూడు రోజుల నుండి మొదలైన ముసురు వానలు కురుస్తున్నాయి. ఈ వానలతో పూర్తిగా ఎండతీవ్రత తగ్గిపోయి వాతావరణం చల్లబడిపోయింది. పొల్లాల్లో ఉన్న వరి ధాన్యం అందుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. అలాగే మిరప పంటలకు వివిధ రకాల తెగుళ్లు సోకడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇలాంటి వాతావరణం ఇంకెన్ని రోజులు ఉంటుందో అని రైతులు దిగాలు పడుతున్నారు.

## అణచివేత అహంకారం వలనే బిఆర్ఎస్ ఓటమి..

మల్హర్‌రావు, డిసెంబర్ 6, ప్రభాతవార్త

అణచివేత, అహంకారం వలనే బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి పాలైందని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. గురువారం మండలంలోని కొయ్యూరు సెంటర్‌లో ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో పది సంవత్సరాల పాటు సాగిన నియంతృత్వ, కుటుంబ, అవినీతి పాలనకు ప్రజలు తమ ఓటుతో బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పారని అన్నారు. ముఖ్యంగా ప్రశ్నించే గొంతుకలపై కొనసాగిస్తున్న అప్రకటిత నిషేధాన్ని, నిర్భందాన్ని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. గత కేసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆశలను, అకాంక్షలను నెరవేర్చడంలో గారాతి గోరంగా వైఫల్యం చెందిందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతను ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా దారుణంగా మోసం చేశారని విమర్శించారు. తీవ్ర అసంతృప్తితో, ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఈఎన్నికల్లో కేసిఆర్ ప్రభుత్వానిన ఓడించారని అన్నారు. ఇందుకుగాను తెలంగాణ ప్రజలకు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు అభినందనలు తెలియజేశారు. బిఆర్ఎస్‌తో పాటు మతోన్మాద ఫాసిస్ట్ బిజేపి పార్టీని కూడా ఓడించినందుకు మరోసారి రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కామర గట్టయ్య, కర్ణాటక సమ్మయ్య, మారపల్లి మల్లేష్, దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, రాళ్లబండి శ్రీధర్, దేవేందర్, అక్కల బాపు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగునిపై వ్యక్తి దాడి..

మల్హర్‌రావు, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన అక్కపాక సమ్మయ్య అనే వ్యక్తి అక్రమంగా తన ఇంటిలోకి చొరబడి తనపై దాడి చేశాడని మల్క హరి అనే దివ్యాంగుడు ఆవేదన వ్యక్తం చేశాడు. జన్మత: ఎటు కదలలేని, నడవలేని స్థితిలో ఉన్న తనను విచక్షణారహితంగా దుర్భాషలాడుతూ దాడి చేశాడని, తీవ్ర గాయాలతో గోదావరిఖని ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. దీనిపై విచారణ జరిపించి తనకు న్యాయం జరిగేలా చూడాలని బాధితుడు అధికారులను వేడుకున్నాడు.

# మంథని వార్త



## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 48.83 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలోని హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఆలయంలోని 11 హుండీలలో గత 28 రోజులుగా భక్తులు వివిధ కానుకల రూపేనా సమర్పించిన వాటి ఆదాయాన్ని ఈ సందర్భంగా లెక్కించగా నగదు రూ. 48 లక్షల 83 వేల 262 ఆదాయం సమకూరగా, బంగారం 8 గ్రాములు, మిశ్రమ వెండి 2 కిలోల 600 గ్రాములు, విదేశీ కరెన్సీ 56 నోట్లు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొనగా కరీంనగర్ ఎండోమెంట్ సహాయ కమీషనర్ చంద్రశేఖర్, కొండగట్టు ఆలయ ఈవో వెంకటేష్, సూపరిండెంట్ సునీల్ తో పాటు ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు

ఎలిగేడు, ప్రభాత వార్త:



నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని గ్రామ గ్రామాన నిర్వహించి నివాళులు అర్పించారు. ఎలిగేడు మండల కేంద్రం లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దూళికట్ట గ్రామంలో సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిమ్నవర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అర్పించిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన కన్న రాజ్యాధికార కలను నిజం చేయవలసిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కవ్వంపల్లి బాపయ్య, కప్పల ప్రవీణ్, ఖంపెల్లి రాము, నాతరి పూజాలు, జల్లి రమేష్, న్యాతరి శంకర్, గంధం రవి, భోగ శ్రీనివాస్, బండ్ల శ్రీనివాస్, కవ్వంపల్లి అనిల్, మద్దెల సంపత్ లు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో మేక మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ముప్పిడి ఐలయ్య తనకున్న మేకలను మేపుతూ తీసుకెళ్లుతుండగా మార్గమధ్యలో విద్యుత్ షాక్‌కు గురై మేక మృతి చెందింది.మేక విలువ సుమారు రూ.25 వేలు ఉంటుందని,ఐలయ్య కన్నీరు పెట్టుకున్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

**మొదటి పేజి తరువాయి..**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారని సిరిసిల్లలో తనకు పెద్ద మెజారిటీ ఇచ్చినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత కెటిఆర్ బుదవారం సిరిసిల్లకు వచ్చారు. ఈ సందర్బంగా తెలంగాణ భవన్‌కు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్బంగా కెటిఆర్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు బాగా పని చేశారని వంద రోజుల పాటు కష్టపడ్డందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని పలితాలపై ఎవరు నిరాశ పడవద్దన్నారు. ఉద్యమ నుంచి వచ్చిన పార్టీ అని మొదటి నుంచి పోరాటం చేశామని కెసిఆర్ నాయకత్వంలో ఆనాడు టిఆర్ఎస్‌గా ఈనాడు బిఆర్ఎస్‌గా ఉన్న పోరాటం కొత్త కాదన్నారు. తప్పకుండ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నిలబెట్టుకోకపోతే ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. కెసిఆర్ సిఎంగా లేరా...ప్రభుత్వం పోయిందా అంటూ కాంగ్రెస్‌కు ఓట్లు వేసినవారు కూడ మెసెజ్‌లు, వీడియోలు పంపుతున్నారని తెలిపారు. రాజకీయాల్లో అధికారం రావడం, పోవడం సాదారణమని దీని కోసం బాదపడాల్సిన అవసరం లేదని నాయకులకు, కార్యకర్తలకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ప్రజలు మనకు రెండు సార్లు అవకాశం ఇచ్చి తిరిగి 39 సీట్లు గెలిపించారని తెలిపారు. అధికారం రాలేదని బాదగాని ఆరాటం కాని లేదన్నారు. ప్రతిపక్ష పాత్రలో రాణిస్తామని ప్రజల గొంతుకగా ప్రజల పక్షాన నిలబడుతామని కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే ప్రజల పక్షాన గొంతు విప్పుతామని తెలిపారు. తెలంగాణలో ఉన్న ఒకే ఒక గొంతు కెసిఆర్ అని ఈ పార్టీని ప్రజలు వదులుకోరని ఆయన తెలిపారు. తాత్కలికంగా చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని ఇప్పటి ప్రభుత్వం పెద్దపెద్ద హామీలు ఇచ్చారని రెండు లక్షల రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఒక్కరికి ఇల్లులాంటివి చాల చెప్పారని ప్రజలు వీటిని రాసిపెట్టుకున్నారని పెర్కోన్నారు. తాము దేనికి భయపడమని కెసిఆర్ నాయకత్వంలో తిరిగి ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతామని తెలిపారు. సిరిసిల్ల పెద్ద మెజారిటీ ఇచ్చారని తాను ఇచ్చిన మాటను డబ్బు, మందు పంచనని చెప్పి మాట నిలబెట్టుకున్నానని అలాగే ప్రజలు కూడ ఆ విశ్వాసాన్ని నిలబెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, బిసి సెల్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** గత నెల 3వ తేదీన తెలంగాణ సెస్టో బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని సిఇఆర్ క్లబ్‌లో నిర్వహించిన 5వ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ అండ్ 2వ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ 2023లో భాగంగాపెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థినులు ఎ.మహాలక్ష్మి, ఎన్.హరిణి, ఎం.అస్మిత, ఎ.అక్షర, డి.స్పూర్తిలు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి ఈ నెల 15, 16, 17వ తేదీలలో పంజాబ్‌లోని ధూరిలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందిస్తూ, జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి పాఠశాలకు, జిల్లాకు గొప్ప పేరు తీసుకు రావాలని కోరుతూ ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను, కృషి చేసిన పిఇటి స్రవంతి, నవీన్‌లను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్ తదితరులున్నారు.

# డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- అదనపు కలెక్టర్ బిఎస్ లత**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బాబాసాహెబ్ అంబేద్కర్ స్పూర్తితో సామాజికంగా ఎదగాలని,ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.బుధవారం రోజున ఐడివోసిలో బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనమైన నివాళిలు అర్పించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ స్పూర్తితో ప్రతి ఒక్కరూ ఎదగాలని, ఆయన రచించిన రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచామని తెలిపారు. జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువతియువకులను ఓటర్లుగా నమోదు చేసి ఉత్సాహంగా ఓటు వేశారని, పరిశీలకులు కూడా అభినందించారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరగాలని అన్నారు. సమాజంలో మోజార్టీ చెప్పిందే న్యాయమని అన్నారు. మహిళలు ఎక్కువ ప్రతిది గమనిస్తారు అని, గృహంలో కావలసినవి సమకూరుస్తారని, సూక్ష్మంగా ఆలోచన చేస్తారని అన్నారు. వ్యవస్థకు, వ్యక్తి స్వేచ్ఛ కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. రిజర్వేషన్‌లు కల్పించిన వ్యక్తి అని అన్నారు. అంతకుముందు హాజరైన వారందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి లక్ష్మినారాయణ, డిఆర్డీవో నరేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఘనమైన శ్రద్దాంజలి ఘటించారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ను కలిసిన కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్‌ను పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కెటిఆర్ తనను హత్తుకొని నేనున్నానని తనకు ధైర్యం చెప్పారని చందర్ అన్నారు. దీంతో నియోజక వర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా తాను చేయగలుగుతాననే విశ్వాసం వచ్చిందని చందర్ చెప్పారు.



## నేడు రాష్ట్ర మంత్రిగా
# ప్రమాణస్వీకారం చేయనున్న శ్రీధర్‌బాబు

**- మంథని నియోజకవర్గం నుండి తరలివెళ్లిన అభిమానులు**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గం నుండి 5వ సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేడు గురువారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తెలంగాణ రా ష్ట్రంలో తొలిసారిగా మంత్రిగా శ్రీధర్‌బాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 2009లో అప్పటి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన శ్రీధర్‌బాబు అనంతరం రాజశేఖర్‌రెడ్డి మరణించిన తరువాత రోశయ్య మంత్రివర్గంలో, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశాడు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో రా ష్ట్రమంత్రిగా ప్రమాణస్వీకరాం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంథని నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలోకాం గ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొనటానికి తరలివెళ్లారు.

– శ్రీధర్‌బాబు ప్రస్థానం , 1969లో కాటారం మండలం ధన్వాడలో జననం

తల్లిదండ్రులు : దుద్దిళ్ల శ్రీపాదరావు, జయమ్మ, భార్యపిల్లలు : శైలజా రామయ్యార్ (సీనియర్ ఐఏఎస్) ఇద్దరు పిల్లలు

చదువు : న్యాయవాద విద్యలో ఉత్తీర్ణత ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాది

రాజకీయ అరంగేట్రం : తండి దివంగత సీ ్పకర్ శ్రీపాదరావు హత్య అనంతరం రాజకీయ ప్రవేశం

ఎమ్మెల్యేగా : 1999 తొలిసారిగా మంథని ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. వరుసగా 2004, 2009,2018, 2023లో ఎమ్మెల్యేగా గెలుపొందారు.

పదవులు : 2004-06 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు 2004-08 వరకు ప్రభుత్వ విప్, 2009-14 వరకు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి, 2014లో తెలంగాణ ఉద్యమ సమయంలో మంథనిలో ఓటమి 2018లో తిరిగి మంథని ఎమ్మెల్యేగా విజయం, 2023లో 5వ సారి మంథని ఎమ్మెల్యేగా ఎన్నిక మళ్లీ మంత్రి పదవి 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటి చైర్మన్‌గా శ్రీధర్‌బాబు వ్యవహరించారు.

## పారమిత విద్యార్థులకు
# జిల్లా కలెక్టర్ అభినందనలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్(ఎన్‌సీఎస్‌సీ) జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పాఠశాలల నుంచి 131 ప్రాజెక్టులు పాల్గొనగా, పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న డి.శివచరణ్ రెడ్డి, బి.గౌరీష్ 6వ తరగతి చదువుతున్న కే.ఋగ్వేద్‌లు రూపొందించిన వెండర్స్ ఫ్రెండ్లీ వెజ్టేబుల్ కార్ట్‌లు రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మెంబర్ సెక్రెటరీ మారుపాక నగేష్ పారమిత పాఠశాల ప్రాజెక్ట్ ఎంపికయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమీలా సత్పతి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను వెండర్స్ ఫ్రెండ్స్ వెజ్టేబుల్ కార్ట్ ప్రాజెక్ట్ రివర్స్ కూలింగ్ పద్ధతి ద్వారా కూరగాయలు, పండ్లను ఎక్కువ సమయం ఎలా తాజాగా ఉంచుతారు అనే వివరాలు, నేటి పరిస్థితులకు అనుగుణంగా ఎలా ఉపయోగపడుతుందని తదితర విషయాల గురించి విద్యార్థులతో చర్చించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, రస్మిత, అనుకర్ రావు, వినోదరావు, హన్మంతరావు, వియుంఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, గైడ్ టీచర్స్ శ్రీనాధ్, అంజన్ కుమార్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.

